# విద్యార్థి వెలుగు

Volume VIII - Issue X - Oct 2025



## సంకల్ప సిద్ధ జీవితం

సంపాదకీయం

# ఉద్దేశ్యపూర్వకమైన జీవితం

కలలు కనేవారు చాలా మంది ఉంటారు, కానీ వాటిని సాకారం చేసుకునేవారు కొద్దిమందే. చరిత్ర పుటలను తిరగేస్తే, అద్భుతాలు సృష్టించిన ప్రతి వ్యక్తి వెనుక ఒక స్పష్టమైన, సుదృఢమైన ఉద్దేశ్యం దాగి ఉందని మనకు తెలుస్తుంది. అలాంటి ఒక అద్భుతమైన చరిత్రకు సాక్ష్యమే నెహెమ్యా జీవితం. షూషను కోటలో రాజుకు గిన్నె అందించే సేవకుడు, సొంత దేశం నుండి వేల మైళ్ళ దూరంలో ఉన్నప్పటికీ, కేవలం 52 రోజుల్లో యెరూషలేము శిథిలమైన గోడలను పునర్నిర్మించడం ఎలా సాధ్యమైంది? ఆధునిక సాంకేతికత, భారీ యంత్రాలు లేని రోజులలో, కేవలం పట్టుదల, విశ్వాసం, అంతకు మించి ఒక నిర్దిష్టమైన ఉద్దేశ్యం కలిగిన ఒక వ్యక్తి, ఈ అద్భుతాన్ని సాధించాడు. దీనికి ఒకే ఒక సమాధానం – ఉద్దేశ్యపూర్వకమైన జీవితం.

అమెరికన్ పాస్టర్, రచయిత అయిన రిక్ వారెన్ తన ప్రసిద్ధ పుస్తకం “ది పర్పస్ డ్రివెన్ లైఫ్” లో ఇలా పేర్కొన్నారు: “మీ ఉద్దేశ్యాన్ని మీరు తెలుసుకోనంత కాలం, జీవితం అర్థరహితంగా ఉంటుంది. దేవుని ఉద్దేశ్యం కోసం జీవించడం ప్రారంభించినప్పుడు మాత్రమే జీవితం నిజమైన ప్రాముఖ్యతను పొందుతుంది.”

మన జీవితంలో కూడా అలాంటి ఉద్దేశ్యం ఉందా? “ఉద్దేశ్యపూర్వకమైన జీవితం” అంటే కేవలం లక్ష్యాలను కలిగి ఉండటం కాదు, అది మన సృష్టికర్త మనకోసం ఉద్దేశించిన దైవిక ప్రణాళికను కనుగొని, దానిలో జీవించడం. యిర్మీయా 29:11లో ప్రభువు ఇలా సెలవిచ్చాడు: ‘నేను మిమ్మును గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణకలుగునట్లుగా అవి సమాధాన కరమైన ఉద్దేశములేగాని హానికరమైనవి కావు” ఈ వాగ్దానం కేవలం ఒక ఆశీర్వాదం కాదు, ప్రతీ విశ్వాసికి ఒక దైవిక ఉద్దేశ్యం ఉందని సూచించే సత్యం. మన జీవితంలో ప్రతీ అణువు, ప్రతీ సమయం ఆయన మహిమ కొరకు, ఆయన రాజ్యం కొరకు ఉపయోగపడాలనేదే దీని అంతరార్థం.

ఉద్దేశ్యపూర్వకమైన జీవితం అంటే ఏమిటి? అది స్పష్టతను, దృష్టిని కోరుతుంది. నెహెమ్యా తన దృష్టిని కూలిపోయిన గోడల నుండి వెనుకకు మరల్చలేదు, శత్రువులైన సన్బల్లటు, టోబియాల బెదిరింపులకు లొంగిపోలేదు. తనకు తన ఉద్దేశ్యం స్పష్టంగా తెలుసు. మన జీవితాల్లో కూడా దేవుడు మనకు అప్పగించిన పని పట్ల అలాంటి స్పష్టత ఉండాలి. లోకం కలిగించే అనేక ఆకర్షణలు, అలవాట్లు, ఆందోళనలు మన దృష్టిని మళ్ళించకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. ఇది కేవలం ఒక ఆశ కాదు, ఒక బలమైన విశ్వాసం, ఓపిక, నిరంతర ఆచరణ. దేవుని చిత్తానికి అనుగుణంగా జీవించడం ఒక కఠినమైన మార్గంలా అనిపించవచ్చు, కానీ అది మాత్రమే నిజమైన నెరవేర్పును, శాశ్వతమైన ఆనందాన్ని ఇస్తుంది.

ఒక ఉద్దేశ్యపూర్వకమైన జీవితం మనకు కేవలం దిశను మాత్రమే ఇవ్వదు, అది మనకు శక్తిని, ఓపికను కూడా ప్రసాదిస్తుంది. కష్టాలు వచ్చినప్పుడు, అడ్డంకులు ఎదురైనప్పుడు, మన ఉద్దేశ్యం మనల్ని ముందుకు నడిపిస్తుంది. జీవితంలో ఏర్పడే ఖాళీ అగాధాలను ఇది నింపుతుంది. మనం కేవలం భూమి మీద జీవించడానికి కాదు, ఒక ఉన్నతమైన ఉద్దేశ్యం కోసం సృష్టించబడ్డామని తెలియజేస్తుంది. మనము ప్రభువు కొరకు చేసే ప్రతీ పని చిన్నదైనా, పెద్దదైనా అది ఆయన రాజ్యాన్ని కదుతుంది, ఆయన నామానికి మహిమను తెస్తుంది. నెహెమ్యా వలె, మనం కూడా మన చుట్టూ ఉన్న సమాజంలో, కుటుంబంలో, మన వ్యక్తిగత జీవితంలో ఒక మార్పును తీసుకురావడానికి పిలువబడ్డాం. ఇది మన ఆత్మకు సంతృప్తిని, మన హృదయానికి నెరవేర్పును ఇస్తుంది.

మరి ఈ దైవిక ఉద్దేశ్యాన్ని మనం ఎలా కనుగొనగలం? ప్రార్థన ద్వారా, వాక్య ధ్యానం ద్వారా, దేవుని సన్నిధిలో గడపడం ద్వారా. మనం ఆయన చిత్తాన్ని వెదకుతున్నప్పుడు, ఆయన మనకు తన ఉద్దేశ్యాన్ని తెలియస్తాడు. ఫిలిప్పీ 4:13 లో పౌలు చెప్పినట్లు: “నన్ను బలపరచువానియందే నేను సమస్తము చేయగలను.” అవును, మన సొంత బలంతో కాదు, క్రీస్తు మన ద్వారా చేసే కార్యాల ద్వారానే మన ఉద్దేశ్యం నెరవేరుతుంది. మనలో ఉన్న ప్రతిభలు, మనకు ఉన్న అవకాశాలు, మన చుట్టూ ఉన్న పరిస్థితులు – అన్నీ దేవుని ఉద్దేశ్యాన్ని నెరవేర్చడానికి ఉపయోగపడతాయి. ఆయన మనకు స్పష్టమైన మార్గాన్ని చూపిస్తాడు, మనకు అవసరమైన సామర్థ్యాన్ని ఇస్తాడు.

మన జీవితం ఒక ప్రయాణం. ఈ ప్రయాణంలో గమ్యం లేని ఓడలా కాకుండా, దైవిక ఉద్దేశ్యం అనే లంగరుతో ముందుకు సాగుదాం. నెహెమ్యా కేవలం గోడలను నిర్మించడమే కాదు, ఆయన ఒక తరం ప్రజలకు ఆశను, నమ్మకాన్ని పునరుద్ధరించాడు. అలాగే, మనం కూడా మన ఉద్దేశ్యపూర్వకమైన జీవితం ద్వారా అనేకులకు స్ఫూర్తిని, దేవుని మహిమను చాటిచెబుదాం. ఈ లోకంలో మన ఉనికి దేవుని ఉద్దేశ్యానికి ఒక సాక్ష్యంగా నిలవాలి. ఆయన కోసమే మనం ఉన్నాం, ఆయన మహిమ కొరకే మనం జీవించాలి. ఆమేన్.

– కె. జాన్ భూషణం

# విద్యార్థి వెలుగు

Vol. VIII - Issue X - Oct 2025

UESI PUBLICATION TRUST - TELANGANA BRANCH



## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad
Managing Editor:
Mr. K. John Bhushanam, Cyberabad
UESI PT TG Branch Sec.:
Mr.V Rajendra Prasad, Hyderabad
**Members:**
Mr. S. Jayaraju, Hyderabad
Mr. Raja Sekhar Addanki, Cyberabad
Mrs. V. Lilly Thedora, Hyderabad
Dr. Yerranna Boggula, Medchal Malkajgiri
Mrs. B.Lily Agnes, Mancherial
Dr. S. John Sukumar, Nizamabad
Ms. U. Catherine Chelsea, Hyderabad



## CONTACT DETAILS

The Editor, Vidyarthi Velugu
UESI Publication Trust - Telangana Branch
H. No: 6 - 68/36, Jangampet Village,
Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Ph: 9491595765
Email: editorvv2018@gmail.com


**SCAN THE QR CODE TO SUBSCRIBE VIDYARTHI VELUGU MAGAZINE**

**Annual (Hard+Soft copy)**
Students -150/-
Graduates - 300/-
**For 3 Years (Hard+Soft copy)**
Students - 450/-
Graduates - 900/-
**Life (10 Years - Hard+Soft copy)**
Students & Graduates - 2000/-
**Overseas (10 Years - Soft copy)**
Students & Graduates - 2000/-

SCAN ME

**Publication Trust Account**

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - Pragathinagar
IFSC code - CNRB0004173
Kindly inform the office after depositing amount.
Ph. **8985482388**

**Please furnish the following details**

Address, Pincode, Phone Number, Mail Id, Payment Transaction Details

**THEMES:**
Nov - Truth Seekers
Dec - Light in Darkness

Please send your writeups on or before **10th of every month** to editorvv2018@gmail.com

## పాఠకుల స్పందన ...

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ...** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు.

## విషయ సూచిక


| | |
|---|---|
| సంకల్ప సిద్ధ జీవితం | 4 |
| క్రీస్తు శిష్యుడిగా రూపాంతరం చెందడం | 8 |
| టెంట్‌మేకింగ్ | 10 |
| దేవుని దర్శనం | 13 |
| నిజమైన విశ్వాసం మతం కంటే ఎక్కువ | 16 |
| రాహాబు | 21 |
| బిల్ బ్రైట్ | 24 |
| ఇదో విద్యార్థి ఉద్యమం | 29 |


## విజ్ఞప్తి

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు రక్షకుడు, ప్రభువునైన యేసుక్రీస్తు నామములో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ క్రింది విషయాలు గమనించాలని కోరుతున్నాము.

1. అడ్రస్ మారినా, మ్యాగజైన్ రాకపోయినా, నూతన సబ్‌స్క్రిప్షన్, రెన్యువల్ కొరకు ఆఫీస్ స్టాఫ్ బ్రదర్ డి.సాయి కుమార్ (79933 97630) ను సంప్రదించగలరు.
2. విద్యార్థి వెలుగు పోస్టల్ అవాంతరాలు లేకుండునట్లు, అందరూ చదివి ఆత్మీయ మేలు పొందేటట్లు భారంగా ప్రార్థించండి, ప్రోత్సహించండి.

**ప్రతి నెల ప్రార్థనాంశాలు 10వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com కు పంపించగలరు.**

- ఎడిటోరియల్ బోర్డ్



# సంకల్ప సిద్ధ జీవితం

మనందరి జీవితంలో ఒకానొక సందర్భంలో ఈ ప్రశ్న మనసులోకి వచ్చి ఉంటుంది: "నేనెవరిని?"

ఈ లోకంలో, ఈ ప్రశ్నకి సరైన సమాధానం వెతకడం అంటే ఇసుకలో నీటి బొట్టు కోసం వెతకడమే. ఎందుకంటే, మనం ఎవరిని అడిగితే వాళ్ళు తమ తమ అనుభవాలు, అభిప్రాయాలు, పరిజ్ఞానం మేరకే సమాధానం ఇస్తారు. కానీ ఆ సమాధానం మన ఆత్మకు శాశ్వతమైన సంతృప్తిని ఇవ్వలేదు.

మీరు మీ గురించి తెలుసుకోవడానికి ఎవరిని అడిగినా, వాళ్లు చెప్పే సమాధానం మిమ్మల్ని గందరగోళానికి గురిచేయడమో, భ్రమల్లోకి నెట్టడమో లేదా నిరాశపరచడమో చేస్తుంది.

**టెక్నాలజీని అడిగితే:** "నేనెవరిని?" అని మీరు టెక్నాలజీని, అంటే ఆధునిక సాంకేతికతను, ఇంటర్నెట్‌ని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ని అడిగితే, అది మీ డేటా ఆధారంగా, మీ ఆసక్తుల ఆధారంగా రకరకాల వివరణలు ఇచ్చి, చివరికి మిమ్మల్ని మరింత గందరగోళానికి గురిచేస్తుంది. మీరు ఎవరు అనే దానికంటే, మీరు ఆన్‌లైన్‌లో ఏం చేస్తున్నారు అనే దానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది. మీ గుర్తింపును కొన్ని క్లిక్‌లు, లైక్‌లు, షేర్‌లకు పరిమితం చేస్తుంది.

**మనుషుల్ని అడిగితే:** "నా విలువ ఎంత?" అని మీరు మనుషుల్ని అడిగితే, వారి జీవితంలోని చేదు అనుభవాలను, నిరాశలను జత చేసి, "నువ్వు ఎప్పుడూ

సాధించలేని," "అనుభవించలేని" విలువను మీకు వివరించి, మిమ్మల్ని భ్రమల్లోకి నెట్టేస్తారు. ఒకవేళ వాళ్ళు మిమ్మల్ని పొగిడినా, ఆ పొగడ్తలు వారి అవసరం తీరే వరకు మాత్రమే ఉంటాయి. వారి అంచనాలను మీరు అందుకోలేకపోతే, మీ విలువ క్షణంలో పడిపోతుంది. మనుషులు ఇచ్చే గుర్తింపు గాలిలో తేలిపోయే మంచులాంటిది - శాశ్వతం కాదు.

**సైన్స్‌ని అడిగితే:** "నా భవిష్యత్తు ఎలా ఉంటుంది?" అని మీరు సైన్స్‌ని అడగాలని ప్రయత్నిస్తే, అది "ఇంకా... ఇంకా... రీసెర్చ్ చెయ్యాలి," "ఇంకా ప్రయోగాలు చెయ్యాలి" అని చెప్పి మిమ్మల్ని నిరాశపరుస్తుంది. సైన్స్ మీకు ప్రస్తుత వాస్తవాలను, సాధ్యతలను చెప్పగలదు కానీ, మీ ఉనికి యొక్క అంతిమ ఉద్దేశాన్ని, మీ జీవిత పరమార్థాన్ని చెప్పలేదు.

## నిజమైన సమాధానం దేవునిలోనే

మన జీవితానికి అసలైన నిర్వచనం, అర్థం దేవుడు మాత్రమే ఇవ్వగలరు. మన గురించి, మన ఉద్దేశం గురించి, మన విలువ గురించి మాట్లాడే ఏకైక గ్రంథం బైబిలు మాత్రమే. ఎందుకంటే, బైబిలు అనేది మన సృష్టికర్త రాసిన ప్రేమ లేఖ. ఆయనకు మాత్రమే తెలుసు మనల్ని ఎందుకు సృష్టించారో.

మీరు ఎంతో విలువైనవారు. మీ గురించి బైబిలు చెప్పే మాటలు ఇవే:

* **మీరు దేవుని చేత చేయబడ్డారు:** మీరు అనుకోకుండా, ప్రమాదవశాత్తు పుట్టలేదు. దేవుడు మిమ్మల్ని ఒక ఉద్దేశంతో ప్రత్యేకంగా డిజైన్ చేసి సృష్టించారు. (కీర్తన 139:13-16).
* **మీరు రక్షించబడ్డారు:** మీ విలువను నిరూపించడానికి, మీ పాపాలను క్షమించడానికి, సిలువ రక్తము ద్వారా మీరు రక్షించబడినారు. ఈ ప్రపంచంలో ఏ వస్తువు కోసం, ఏ వ్యక్తి కోసం దేవుడు తన కుమారుని ప్రాణం ఇవ్వలేదు. కేవలం మీ కోసం మాత్రమే ఇచ్చారు. ఇంతకంటే విలువ ఏముంటుంది?
* **మీరు ఏర్పరచబడ్డారు, పిలువబడ్డారు:** దేవుడు మిమ్మల్ని ప్రత్యేకమైన పని కోసం లోక స్థాపన కంటే ముందే ఏర్పరచుకున్నారు (ఎఫెసీ 1:4).
* **మీరు నడిపించబడుతున్నారు:** మీరు ఒంటరిగా లేరు. దేవుని ఆత్మ, పరిశుద్ధాత్మ చేత నడిపించబడుచున్నారు.
* **మీ భవిష్యత్తు సురక్షితం:** ఈ లోకంతో మీ ప్రయాణం ముగియగానే, మీరు యుగయుగాలు ఆ దేవుని దగ్గరికే ఉండటానికి వెళ్తారు.

## మీ చిరునామా, మీ గుర్తింపు ఆయనే

మీకు నిజమైన చిరునామా, గుర్తింపు ఇచ్చేది దేవుడే. ఆయనే మీకు ఆధారం, ఆశ్రయం, అభయం, ఆనందం, ఆహ్లాదం, అభిరుచి, ఆశీర్వాదం. ఆయనే మీ జీవితాన్ని నడిపించే నావికుడు. ఆయనే మిమ్మల్ని బలపరిచే ప్రేమ. దేవునికి మీ పట్ల ఎన్నో మంచి ఆలోచనలు ఉన్నాయి. "యెహోవా నా దేవా, నీవు మా యెడల జరిగించిన ఆశ్చర్యక్రియలును మాయెడల నీకున్న తలంపులును బహు విస్తారములు" (కీర్తనలు 40:5).

**మీరు మిమ్మల్ని ఎలా చూసుకోవాలంటే, దేవుడు నిన్ను యేసు క్రీస్తులో ఎంతో విలువైన వానిగా చూస్తున్నట్లే, మీరు కూడా మిమ్మల్ని మీరు చూసుకోవాలి.**

### గొప్ప శుభవార్త

పరలోకం మిమ్మల్ని ప్రేమిస్తుంది. మీ కష్టం, మీ లోపం, మీ గతం – దేనితో సంబంధం లేకుండా, మీరు క్రీస్తును బట్టి ఎంతో విలువైనవారిగా చూడబడుతున్నారు. మీరు ఆయన సొత్తు. "నేను ఒంటరివాడిని... నా జీవితాన్ని సంపూర్ణంగా ముగించడం సాధ్యం కాదేమో..." అనే ఆలోచన ఒక ప్రమాదకరమైన భ్రమ. దేవుని దృష్టిలో, మీ జీవితం ఇంకా పూర్తి కాలేదు. గొప్ప ప్రణాళిక మీ కోసం ఎదురుచూస్తోంది. మీరు మీ ఉద్దేశాన్ని కనుగొంటే, ఒంటరితనం దూరమవుతుంది. మీ జీవితం యొక్క చివరి అధ్యాయం ఇంకా రాయబడలేదు.

### దేవుని ప్రణాళికను అర్థం చేసుకో

మీరు మిమ్మల్ని ఎలా చూడాలి? మీరు మిమ్మల్ని ఎలా చూసుకోవాలంటే, దేవుడు నిన్ను యేసు క్రీస్తులో ఎంతో విలువైన వానిగా చూస్తున్నట్లే, మీరు కూడా మిమ్మల్ని మీరు చూసుకోవాలి. మీ భవిష్యత్తు యేసు క్రీస్తులోనే చూసుకోండి. ఈ లోకపు తాత్కాలిక విజయాల్లో, భద్రతల్లో మీ భవిష్యత్తును వెతకవద్దు.

### ఎ) ప్రమాదం నుండి జాగ్రత్త

దేవుడు మనల్ని తన స్వరూపములో సృష్టించాడు. మీరు తన కుమారుడైన క్రీస్తు స్వరూప్యాములోకి మారాలని ఆయన ఉద్దేశం. కానీ మనం ఏం చేస్తున్నాం? వేరేవారి స్వరూపంలోకి మారాలని లేదా ఇతరుల చేత మెప్పు పొందాలని ఆశపడతాం. మీ ఆకారం, రూపం ఇతరుల దృష్టిలో గొప్పగా, ఆకర్షణీయంగా కనిపించాలని పడే ప్రయాస, మిమ్మల్ని ఇంకా ప్రమాదములోకి నెట్టివేస్తుంది. ఇది దేవుని ప్రణాళికకు విరుద్ధం. దేవుడు మిమ్మల్ని తన మహిమ కోసం సృష్టించుకుంటే, మీరు మీ మహిమ కోసమో, లేదా వేరే వారి ఘనత కోసమో ఆశపడితే, అది ఎంత నష్టమో ఆలోచించండి! మీ జీవిత పరమార్థం దేవుని మహిమే. ఆయన కోసం జీవిస్తే, మీ జీవితం కూడా మహిమతో నిండుతుంది.

### బి) ప్రేమలో పొరపాటు

యేసయ్య మిమ్మల్ని రక్షించడం కోసం ప్రాణమిచ్చునంతగా ప్రేమిస్తే, మీరు వేరే వాటిని (డబ్బు, వస్తువులు, హోదా) లేదా వేరే వారిని ప్రేమించడం, వేరేవారు మిమ్మల్ని ప్రేమించాలని ఆశపడటం ఎంత పొరపాటో గమనించండి.

### సి) నిరాశకు దారి

దేవునితో కాకుండా మరొక మార్గములో జీవితమును అనుభవించాలని చూసి, అనేక మంది నిరాశ పడ్డారు. మీరు కూడా అదే దారిలో వెళ్లకూడదనేది దేవుని చిత్తము.

### డి) నిజమైన విజయం

విజయము కొరకు ఆశ పడడంలో తప్పు లేదు. కానీ ఆ ఆశ అత్యాశగా మారి, మీకు తీవ్ర దు:ఖమును కలిగిస్తుందేమో జాగ్రత్త వహించండి. దేవుడు మీరు విజయము సాధించాలని కోరుకుంటారు. అయితే,

ఆయన ఆశించే విజయానికి, లోకము చెప్పే విజయానికి చాలా తేడా ఉంది:

* లోకం చెప్పే విజయం – డబ్బు, హెూదా, అధికారం.
* క్రీస్తు చెప్పే విజయం – పాపంపై విజయం, సాతానుపై విజయం, నిత్యజీవం.

మీకు సక్సెస్ రాలేదని బాధపడవద్దు. మీరు చేయగలిగిన ఉత్తమంగా కృషి చేయండి, ఫలితం దేవునికి అప్పగించండి. ఇతరులు సక్సెస్ సాధిస్తుంటే మీకు కలిగే బాధను బట్టి నిరాశపడకుండా, క్రీస్తు విజయశీలుడని, ఆయన మీ జీవితమును జయ జీవితముగా మారుస్తాడని విశ్వసించండి.

## దేవునితో కలిసి నడువు

మీ జీవితంలో ఒత్తిడి ఎందుకు వస్తుందో తెలుసా? మీరు మీ దేవునితో కలిసి సామరస్యముగా, మంచి సంబంధము కలిగి జీవించడానికి సృష్టించబడ్డారు. మీరు ఆయనతో సామరస్యంగా లేనప్పుడు, మీ ఆత్మ ఒత్తిడిని, అశాంతిని కలిగిస్తుంది. దేవునితో కలిసి నడవడానికి ఏం చేయాలి? దేవునికి నిజముగా మిమ్మల్ని మీరు సమర్పించు కోండి. సమృద్ధిగా ప్రార్థన చేసుకోండి. ఆయన వాక్యము (బైబిలు) మిమ్మల్ని ప్రేమిస్తుంది గనుక, దానితో నిత్యమూ పోషించబడండి. దేవుడు మీకు ఇచ్చిన ప్రతీది మంచిదే అని నమ్మి, ఆయన్ను స్తుతించుడి. ఇతరుల కంటే నేను తక్కువ వాడను అని వేరే వారితో మిమ్మల్ని మీరు పోల్చుకోనవద్దు. ఆవేశంగా నిర్ణయాలు చేయకుండా ప్రతి సందర్భాన్ని అర్థం చేసికొని ఆనందించాలి. మీరు దేవుని నమ్మితే, ఆయన తన గురించి మరియు మీ జీవితము గురించి చెప్పిన వాటిని అన్నిటినీ మీరు నమ్మాలి. ఒకవేళ మీరు నమ్మకపోతే, అది మీ జీవితంలో నిరాశను, భయాన్ని పెంచుతుంది. యేసయ్య మాత్రమే మీ జీవితానికి నిజమైన నిరీక్షణ అని నమ్మకపోతే, ఇప్పటి జీవితము విషయములో (భయం, ఒత్తిడి) మరియు రాబోవు నిత్య జీవితము విషయములో (రక్షణ) మరే విధముగా నిరీక్షణ కలుగదు. మీ జీవితమునకు ఒక మంచి ప్రారంభము సిలువ దగ్గరనే స్టార్ట్ అవుతుంది. మీ జీవితాన్ని ఎంతో అందముగా తీర్చగల దేవుని చేతికి మిమ్మల్ని మీరు సమర్పించు కోండి.


## ముగింపు

మీరు దేవుని బిడ్డగా ఆయన మీకిచ్చే నిజమైన గుర్తింపును అర్థం చేసుకున్నప్పుడు, మీ జీవితంలో గొప్ప మార్పులు వస్తాయి. మీరు ఇకపై సంబంధాల కోసం, గుర్తింపు కోసం, విజయము కొరకు ఆశ పడడం తగ్గిస్తారు. మీ గురించి ఇతరులు ఏ మనుకుంటున్నారో పట్టించుకోవడం తగ్గిస్తారు. మనుష్యుల నుండి కలిగే మెప్పును కోరుకోరు. మీ జీవితాన్ని బట్టి దేవునికి కృతజ్ఞత చెల్లిస్తారు. మీరు దేవుని ప్రేమను ఎంతో అభినందిస్తారు. మిమ్మల్ని మీరు ప్రేమించుకోవడం ప్రారంభిస్తారు. మీరు అనుకోకుండా ఈ భూమి మీదకు రాలేదు, మీరు దేవుని ఉద్దేశం. దేవుని దృష్టిలో, మీ ఉనికి ఒక అద్భుతం. ఈ సత్యాన్ని హృదయంలో ఉంచుకొని మీ జీవితాన్ని ఆ ఉద్దేశం చుట్టూ నిర్మించుకోండి.

## రిఫరెన్స్

1. ఐడెంటిటీ థెఫ్ట్: మైక్ బ్రూక్స్

– రవి కుమార్, స్టాఫ్,
హైదరాబాద్



# క్రీస్తు శిష్యుడిగా రూపాంతరం చెందడం

మనం ఒక సీతాకోక చిలుకను చూసినప్పుడు అది ఎంతో అందంగా కనిపిస్తుంది. అయితే, దానికి ఆ రూపం రాకమునుపు అది కేవలం ఒక గొంగళి పురుగులా ఉంటుంది. అది అంత ఆకర్షణీయంగా ఉండదు. అది మార్పు చెందిన తర్వాతనే ఎంతో రమణీయంగా మారిపోతుంది.

అదే విధంగా, పాప స్వభావంతో ఉన్నప్పుడు, మానవులంతా దేవునికి శత్రువులుగా, ఆయనకు దూరముగా ఉన్నారు. అయితే, యేసు క్రీస్తు తన స్వరూపంలోకి మార్చుటకు మానవులందరినీ ఆహ్వానిస్తున్నాడు.

మనం యేసుక్రీస్తు నందు విశ్వాసముంచి ఆయన శిష్యులుగా ఉండుటకు ఇష్టపడి వచ్చినప్పుడు, ఆయన ఈ రూపాంతర ప్రక్రియను ప్రారంభిస్తాడు. ఈ మార్పు అనేది ఒక దినములో జరిగే కార్యం కాదు. ఇది ఒక నిరంతర ప్రక్రియ.

మనం యేసు క్రీస్తు జీవితాన్ని పరిశీలిస్తూ, ఆయనతో నడుస్తూ, ఆయన మాటలకు విధేయత చూపిస్తూ ఉన్నప్పుడు, మనం ఆయన స్వరూపంలోనికి మార్చబడతాము. ఈ లోకంలో ప్రతి విశ్వాసికి ఉండాల్సిన అంతిమ లక్ష్యం క్రీస్తు స్వరూపంలోనికి మార్చబడటమే.

### పేతురు రూపాంతరం

యేసు పిలిచినప్పుడు శిష్యుల్లో ఒకరైన పేతురు, మొదట్లో ఒక సాధారణ జాలరి. అక్షరజ్ఞానం లేనివాడు, భావోద్వేగాలకు లొంగిపోయేవాడు. కానీ పేతురు జీవితంలో పరిస్థితుల ద్వారా, సంభాషణల ద్వారా, బోధనల ద్వారా యేసును అనుసరించినప్పుడు, అతను ముఖ్య శిష్యుడిగా, అపొస్తలుడిగా, శక్తివంతమైన అద్భుతాలు చేసే వ్యక్తిగా మారాడు. ఒకరకరకంగా, అతను "జాలరి నుండి మనుషులను పట్టే జాలరిగా" ఇలా మారాడు:

### 1. పిరికివాడి నుండి ధైర్యవంతుడిగా

ఒకసారి పేతురు అందరూ యేసును విడిచి పెట్టినా, తాను మాత్రం విడిచిపెట్టనని యేసుకు చెప్పాడు. కానీ ఆ గడియ వచ్చినప్పుడు, 'పేతురు దూరంగా ఆయనను వెంబడించాడు' (మత్తయి 26: 58). పేతురు చాలా పిరికివాడు, అందుకే "దూరం నుంచి" యేసును అనుసరించాడు.

యూదుల భయంతో తాను యేసు శిష్యుడినని తెలియజేయడానికి ఇష్టపడలేదు. కానీ తరువాత, యేసును సిలువ వేసిన ఇశ్రాయేలీయుల ముందు ధైర్యంగా ఇలా సాక్ష్యం చెప్పాడు: 'మీరు జీవాధిపతిని చంపారు గాని, దేవుడు ఆయనను మృతులలో నుండి లేపాడు. దీనికి మేము సాక్షులం' (అపో. కార్య. 3:15). ఒకప్పుడు పిరికివాడైన పేతురు ధైర్యవంతుడిగా మారిపోయాడు.

### 2. ఆవేశపరుడి నుండి నిలకడగల వ్యక్తిగా

పేతురు ఆవేశపరుడు. ఏ చర్చ అయినా తానే మొదలుపెట్టేవాడు. ప్రశ్నలు వేయడంలో, సమాధానం చెప్పడంలో తనే ముందు ఉండే

వాడు. ఆలోచించకుండా మాట్లాడేవాడు. యేసు రూపాంతరం చెందినప్పుడు, ఇద్దరు వ్యక్తులు ఆయనతో మాట్లాడుతున్నారు. వారు యేసును విడిచి వెళ్తుండగా, పేతురు ఆయనతో, 'ఏలినవాడా, మనమిక్కడ ఉండుట మంచిది, నీకు ఒకటియు మోషేకు ఒకటియు ఏలీయాకు ఒకటియు మూడు పర్ణశాలలు మేము కట్టుదుమని' (లూకా 9:33) అని అన్నాడు. అప్పుడు బైబిల్లో ఇలా ఉంది: 'తాను చెప్పినది తానెరుగకయే చెప్పెను'. అతని స్వభావం అంత ఆవేశపూరితంగా ఉండేది. కానీ తర్వాత, యెరూషలేములో జరిగిన సంఘ సమావేశంలో సున్నతి గురించి ఒక వివాదం వచ్చింది. చర్చకు ప్రశ్న వచ్చినప్పుడు, ఈసారి పేతురు ఆవేశపడలేదు. అక్కడ ఉన్న అందరి అభిప్రాయాలను 'చాలాసేపు చర్చించిన తర్వాత' (అపొ. కార్య. 15:7) మాత్రమే అతను తన నిర్ణయాన్ని చెప్పాడు. అతను నిలకడగల వ్యక్తిగా మారిపోయాడు.

### 3. నిద్రపోయేవాడి నుండి ప్రార్థనపరుడిగా

గెత్సెమనే తోటలో యేసు తీవ్రమైన వేదనలో ఉన్నప్పుడు, తన శిష్యులతో 'మెలకువగా ఉండి ప్రార్థన చేయండి' అని చెప్పాడు. కానీ పేతురు, ఇతర శిష్యులతో కలిసి నిద్రపోతూ కనిపించాడు. బాధతో, దు:ఖంతో యేసు పేతురుతో, 'సీమోనూ, నీవు నిద్రించుచున్నావా? ఒక్క గడియయైనను మేలుకొనియుండలేవా? మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా నుండి ప్రార్థన చేయుడి' (మార్కు 14:38) అని అన్నాడు. కానీ ఇదే పేతురు తర్వాత సంఘానికి, 'మీ విరోధియైన సాతాను గర్జించు సింహంలా ఎవరిని మింగుదామా అని వెదుకుతూ తిరుగుతున్నాడు' (1 పేతురు 5:8) అని హెచ్చరిస్తూ మెలకువగా ఉండమని చెప్పాడు. అతను ప్రార్థనపరుడిగా మారిపోయాడు.

### 4. సేవ చేయబడేవాడి నుండి సేవకుడిగా

యేసు శిష్యుల పాదాలు కడిగినప్పుడు, పేతురు మొదట యేసును తన పాదాలు కడగకుండా అడ్డుకున్నాడు. కానీ తర్వాత యేసు తన పాదాలు కడగడానికి అనుమతించాడు. బహుశా తన యజమాని శిష్యులకు సేవ చేయడం చూసి అతని మనసుపై అది గొప్ప ప్రభావాన్ని చూపించి ఉండవచ్చు. తర్వాత, అతను సంఘ నాయకులను 'ఆసక్తిగా సేవ చేయండి' (1 పేతురు 5:2) అని హెచ్చరించాడు. సేవ చేసే వ్యక్తిగా మారడానికి అతనికి గొప్ప రూపాంతరం అవసరం అయ్యింది.

### 5. భావోద్వేగాల నుండి సిద్ధాంతాలకు

తోటలో యేసును పట్టుకోవడానికి వచ్చినప్పుడు, పేతురు కత్తి దూసి ప్రధాన యాజకుని సేవకుడైన మల్కు చెవిని నరికాడు. పేతురు ఇలా భావోద్వేగంతో చేశాడు. కానీ తర్వాత, అతను సంఘ నాయకులను 'మేలు చేసి బాధపడునప్పుడు మీరు సహించుడి' (1 పేతురు 2:20) అని హెచ్చరించాడు. ఇప్పుడు అతను భావోద్వేగాల ద్వారా కాకుండా, సరైన సిద్ధాంతంతో నడుచుకున్నాడు.

### రూపాంతరం ఎలా సాధ్యం?


శిష్యులు యేసుక్రీస్తును అనుసరించడానికి కట్టుబడి ఉంటే వారి జీవితాల్లో రూపాంతరం సాధ్యం. ఒక పిరికివాడు, ఆవేశపరుడు, భావోద్వేగాలకు లొంగిపోయే వ్యక్తి క్రీస్తు రాజ్యం విస్తరణలో ధైర్యవంతుడుగా, సిద్ధాంతాలకు కట్టుబడినవాడుగా, నిలకడగలవాడుగా, శక్తివంతమైన బోధకుడిగా, నాయకుడిగా మారిపోయాడు. యేసు పేతురుతో వ్యవహరించడంలో చాలా జాలి చూపించాడు. పేతురు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చాడు, అతని తప్పుల్లో కూడా సహనం చూపించాడు, పశ్చాత్తాపపడినప్పుడు అతని నమ్మక ద్రోహాన్ని క్షమించాడు, చివరికి పేతురుకు యేసు ప్రేమను అర్థమయ్యేలా చేశాడు.

### పేతురు తన వంతుగా ఇలా చేశాడు:

* యేసును అనుసరించడానికి అన్నీ విడిచిపెట్టడానికి సిద్ధపడ్డాడు (మార్కు 1:17)
* రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడ్డాడు
* యేసు సర్వోన్నతుడని గుర్తించి, ఒప్పుకున్నాడు (మార్కు 8:29, మత్తయి 16:14-17)
* తన తప్పుల నుండి పాఠాలు నేర్చుకున్నాడు
* అతని పశ్చాత్తాపం నిజమైనది (మార్కు 14:72)
* యేసుపై తనకున్న ప్రేమను ఒప్పుకున్నాడు, అదే అతన్ని గొర్రెలను కాయడానికి ప్రేరేపించింది (యోహాను 21)

మీరు కూడా యేసుక్రీస్తు శిష్యులుగా మారడానికి, మీ జీవితాన్ని ఆయన మార్చడానికి అనుమతిస్తారా?

**– లిల్లీ స్టాన్లీ జోన్స్,**
మంచిర్యాల



# టెంట్‌మేకింగ్

యూనియన్ ఆఫ్ ఇవాంజలికల్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా (యుఇయస్ఐ) అనే పేరు దాని వ్యవస్థాపకుల తొలి దార్శనికతను ప్రతిబింబిస్తుంది. ప్రారంభ రోజుల్లో స్టాఫ్‌గా పనిచేసిన బ్రదర్ పి.సి. వర్గీస్ హిమాలయ పర్వతాల దిగువన ఉన్న ప్రాంతాలకు కూడా ప్రయాణించేవారు. అలా ఆయన సేవ చేసిన సందర్భంలో తాను మెంటార్ చేసిన ఒక విద్యార్థిని ఇప్పుడు తన భర్తతో కలిసి హిమాలయాల ఎగువ ప్రాంతంలో ఒక సంఘానికి పాస్టర్‌గా సేవ చేస్తున్నది. ఇటువంటి కథలు ఎన్నో ఉన్నాయి. కానీ తర్వాత దశాబ్దాలలో ఉత్తర భారతదేశంలో పరిచర్యలో చెప్పుకోదగ్గ పురోగతి కనిపించలేదు.

ఈ రోజుకు కూడా, దాదాపు ఏడు దశాబ్దాలు గడిచినా, మధ్యప్రదేశ్ పైన ఉన్న ఉత్తర భారతదేశంలోని 13 రాష్ట్రాలలో యుఇయస్ఐకి ఒక బలమైన విద్యార్థి పరిచర్య లేదు. ఈ పరిస్థితుల్లో, పరిచర్య బలంగా ఉన్న దక్షిణ రాష్ట్రాల మీద, ఈ అన్‌రీచ్డ్ రాష్ట్రాలను రీచ్ కావల్సిన ఒక ప్రత్యేకమైన మిషన్ బాధ్యతను కలిగియున్నాయి.

ఈ నేపథ్యంలో, మనం టెంట్‌మేకింగ్ అనే విధానం గురించి, యుఇయస్ఐ క్రాస్-కల్చరల్ విద్యార్థి పరిచర్యలో దాని ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిద్దాం.

'టెంట్‌మేకర్స్' అనే పదం కొత్త నిబంధనలో అపో. కార్య. 18:3లో ఒక్కసారే కనిపిస్తుంది. పాత నిబంధనలో ఇది గుడారాలు తయారుచేసే ఒక భౌతిక పనిని సూచిస్తుంది. అయితే, క్రొత్త నిబంధనలో పౌలు జీవితం ద్వారా మనం చూసినట్లుగా, ఇది ఒక అలంకారిక అర్థంలో వాడబడింది. పౌలు రాత్రింబవళ్ళు కష్టపడి పనిచేశాడు. పగలు సువార్త ప్రకటించడం, రాత్రిపూట గుడారాలు కుట్టడం, మరమ్మత్తు చేయడం చేసేవాడు.

ప్రస్తుతం, 'టెంట్‌మేకింగ్' అనేది మిస్సియాలజీలో (దైవసేవా శాస్త్రం) ఒక సాంకేతిక పదంగా మారింది. సువార్తను సులభంగా ప్రకటించలేని ప్రాంతాల్లో సువార్తను వ్యాప్తి చేయడానికి ఒక మిషన్ వ్యూహంగా దీనిని ఉపయోగిస్తున్నారు.

## టెంట్‌మేకర్ అంటే ఎవరు?

"మిషన్ స్ఫూర్తితో ప్రేరేపించబడి, స్వయం ఆధారితంగా ఉంటూ, సువార్త అవసరం ఉన్న మరో సంస్కృతి ఉన్న ప్రాంతానికి వెళ్ళి, అక్కడ విద్యార్థి

పరిచర్యను తన మొదటి ప్రాధాన్యతగా చేసుకుని పాల్గొనే యేసుక్రీస్తు శిష్యుడి" ని టెంట్‌మేకర్ అంటారు. ఇది టెంట్‌మేకింగ్ సెల్ ఇచ్చిన నిర్వచనం.

టెంట్‌మేకర్స్ అంటే, తమ సుఖవంతమైన సొంత సంస్కృతిని వీడి, తెలియని, తరచు కఠినమైన, భిన్న సంస్కృతుల ప్రాంతాలకు ఉద్దేశపూర్వకంగా కదిలి వెళ్లి, ఆ ప్రాంతాలలో విద్యార్థి సేవను ప్రారంభించడానికి ఉద్దేశపూర్వకంగా వెళ్ళేవారు. వీరు దీర్ఘకాలిక నిబద్ధతతో అనేక సంవత్సరాలు ఈ అవసరమైన ప్రాంతాలలో నివసిస్తూ సేవను బలపరుస్తారు. ఒకవేళ ఆ ప్రాంతంలో సేవ బలంగా తయారైతే, వారు అదే రాష్ట్రంలోని మరో అవసరం ఉన్న ప్రాంతానికి గానీ, లేదా మరో అవసరం ఉన్న రాష్ట్రానికి గానీ వెళ్తారు.

**ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలస వెళ్ళిన ఏ విశ్వాసినైనా టెంట్‌మేకర్‌గా పరిగణించవచ్చా?**

ఒక వ్యక్తి కొత్త ఉద్యోగం, ప్రమోషన్ లేదా ట్రాన్స్‌ఫర్ కారణంగా మారినప్పుడు, సరైన ప్రాధాన్యతలు ఇస్తే, అతను కూడా టెంట్‌మేకర్‌గా ఉండటాన్ని మనం కాదనలేం. అయితే, తేడా ఏమిటంటే, ఒక టెంట్‌మేకర్ దేవుని ఆత్మ నడిపింపు ప్రకారం తన వృత్తిని పణంగా పెట్టి, ఒక కొత్త ప్రదేశానికి మారడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాడు. కానీ, ఉద్యోగరీత్యా వెళ్ళిన వ్యక్తి, మిషన్ ఫీల్డ్ అవసరాల కంటే తాను సేవ చేస్తున్న సంస్థ అవసరాలకు కట్టుబడి ఉంటాడు. కాబట్టి, మిషన్ ఫీల్డ్‌లో అవసరం ఉన్న మరో చోటికి వెళ్ళడానికి ఎప్పుడూ అందుబాటులో ఉండకపోవచ్చు.

**ఈ వ్యూహం వల్ల లాభాలు ఏమిటి?**

టెంట్‌మేకర్ వివిధ రకాలైన ప్రజలకు సులభంగా చేరువకాగలుగుతారు, ఇది సామాన్యంగా కష్టమైన విషయం. అతను/ఆమెకు ఒక టీచర్, డాక్టర్ లేదా వ్యాపారవేత్తగా గుర్తింపు ఉండటం వలన సమాజంతో కలిసిపోవడం, వ్యక్తిగత సంబంధాలు ఏర్పరచుకోవడం సులభం అవుతుంది. ప్రజలు కూడా టెంట్‌మేకర్‌తో స్వేచ్ఛగా మాట్లాడగలుగుతారు, ఎందుకంటే వారు సహోద్యోగిగా, టీచర్‌గా లేదా మెంటార్‌గా ఉంటారు. తద్వారా సమాజంలో సువార్తను పంచుకోవడం మరింత సహజంగా జరుగుతుంది. అంతేకాకుండా, టెంట్‌మేకర్ తమ వృత్తి కారణంగా ఆ సమాజంలో దీర్ఘకాలం, తరచుగా చాలా సంవత్సరాలు లేదా దశాబ్దాల పాటు నివసించడానికి ఒక బలమైన కారణం లభిస్తుంది.

ఈ టెంట్ మేకర్స్ సాధారణంగా ఒకే ప్రాంతంలో కానీ, ఒకే నగరంలో కానీ చిన్న బృందాలుగా పని చేస్తారు.

ఈ టెంట్‌మేకర్స్ క్రొత్తగా వెళ్ళే టెంట్‌మేకర్స్‌కు మార్గం సుగమం చేస్తూ, ఒక టీమ్‌ను నిర్మిస్తారు. ఇది టెంట్‌మేకర్స్ సమాజంలో 'ఉప్పు'గా మరియు 'వెలుగు'గా ఉండటానికి సహాయపడుతుంది.

అపొస్తలుల కార్యములు 18వ అధ్యాయంలో పౌలు ఒక నగరంలో ఒక చోటు నుండి మరొక చోటుకి మరియు ఒక నగరం నుండి మరొక నగరానికి వెళ్ళడం మనం చూస్తాము. అలా వెళ్ళేటప్పుడు, తన స్థానంలో స్థానిక విశ్వాసులను ఆ పరిచర్యను కొనసాగించడానికి ఏర్పాటు చేసేవాడు.

**టెంట్‌మేకింగ్ సువార్తను నిషేధించిన దేశాలకు మాత్రమే వర్తిస్తుందా?**

ఇది సువార్తను నిషేధించబడిన దేశాలకు మరింత అనుకూలంగా ఉన్నప్పటికీ, టెంట్‌మేకింగ్ అనేది కేవలం ఒక సంకుచితమైన ఆలోచన కాదు. నిజానికి, సంఘం ఇంకా స్థాపించబడని ప్రాంతాల్లో ఇది ఒక విస్తృతమైన, ప్రభావవంతమైన వ్యూహం.

**అర్బన్ స్టూడెంట్ మినిస్ట్రీకి టెంట్‌మేకింగ్ మరింత అనుకూలంగా ఉంటుందా?**

పైన చెప్పిన లాభాల వలన, ఇది అర్బన్ స్టూడెంట్ మినిస్ట్రీకి చాలా అనుకూలంగా ఉంటుంది. పట్టణ ప్రాంతాలలో టెంట్‌మేకర్స్‌కి రకరకాల ఉద్యోగ అవకాశాలు సులభంగా లభిస్తాయి. సాధారణంగా,

యుఇయస్ఐలో టెంట్‌మేకర్స్‌గా ఉన్న చాలామంది విద్యార్థి పరిచర్య కోసం టీచింగ్ ఉద్యోగాలు ఎంచు కుంటారు, కానీ వాళ్ళు తమ వృత్తికి సరిపోయే ఏ ఉద్యోగాన్నైనా చేసుకోవచ్చు.

**టెంట్‌మేకర్స్‌కి అందుబాటులో ఉన్న వృత్తిపరమైన అవకాశాలు ఏమిటి?**

అన్ని స్థాయిలలోని టీచర్స్, ముఖ్యంగా ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో ఇంగ్లీష్ టీచర్స్, పాఠశాలలు మరియు ఇతర సంస్థలలో అడ్మిని స్ట్రేటర్లు, మెడికల్ డాక్టర్స్ మరియు పారామెడిక్స్, ఫ్యాక్టరీలలో సాంకేతిక ఉద్యోగాలు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు/సిబ్బంది, ఎన్జీఓలలో ఫీల్డ్/అడ్మినిస్ట్రేటివ్ ఉద్యోగాలు, వ్యాపారాల అవకాశాలకు కొరత లేదు.

**పయనీరింగ్ పరిచర్యకు టెంట్‌మేకింగ్ మాత్రమే ఏకైక వ్యూహమా?**

అన్‌రీచ్డ్ రాష్ట్రాలలో విద్యార్థుల పరిచర్యకు టెంట్‌మేకింగ్ ప్రత్యేకంగా అనుకూలంగా ఉంటుంది. అయితే ఇది ఏ ఇతర పద్ధతులను/వ్యూహాలను తక్కువచేయదు. దేవుని సేవ చేసే పూర్తికాల సేవకులు విశ్వాసులచే పోషింపబడటం సరైనదని, న్యాయమైన దని పౌలు గట్టిగా నమ్మాడు (1 కొరింథీ 9:14; 1 తిమోతి 5:17-18). టెంట్‌మేకింగ్, ఇంకా ఇతర పద్ధతులు ఒకదానితో ఒకటి కలిసి పనిచేస్తాయి.

**ఈ అవకాశాల గురించి గ్రాడ్యుయేట్స్, విద్యార్థులకు ఎలా అవగాహన కల్పించాలి?**

రాష్ట్రం నుండి వెళ్ళిన టెంట్‌మేకర్స్ అనుభవాలను నేరుగా వినే అవకాశాలు కల్పించాలి. అంతేకాకుండా, లోకల్, రీజినల్, స్టేట్ లెవల్ గ్యాదరింగ్స్‌లో ఈ అంశాన్ని చర్చించాలి.

**ముగింపు**

టెంట్‌మేకర్ అంటే ప్రభువైన యేసుక్రీస్తుకు సంపూర్ణంగా లోబడిన ఒక శిష్యుడు. వారికి తమ పిలుపు గురించి చాలా స్పష్టత ఉంటుంది. వేరే సంస్కృతిలో, వేరే ప్రాంతంలో ఒక వృత్తిని చేపట్టి, నిపుణులుగా పనిచేయాలనే తపన వారికి ఉంటుంది.

వారు తమ నైపుణ్యాలను, వృత్తిని ఆ సమా జంలో గుర్తింపు పొందడానికి, సంబంధాన్ని ఏర్పరచు కోవడానికి ఉపయోగిస్తారు. మాటలతోనూ, క్రియల తోనూ, తమ జీవిత విధానంతోనూ సువార్తను ప్రకటిస్తారు. వారికి సేవ చేసే సమాజం పట్ల నిజ మైన ప్రేమ ఉంటుంది.

వారి కెరీర్ లక్ష్యాలు, జీతాన్ని ఖర్చు చేసే విధానం ఇతరులకంటే భిన్నంగా, దేవుని మహిమార్థమై ఉంటాయి. అంతేకాదు, ప్రభువు రక్షకుడైన యేసు క్రీస్తు చివరి ఆజ్ఞకు విధేయులై, అవసరమైన మరో ప్రాంతానికి వెళ్ళడానికి వారు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు. దీన్నే మనం "మార్చింగ్ ఆర్డర్" అంటాం. అంటే, ఎక్కడికి వెళ్లమంటే అక్కడికి వెళ్ళ డానికి వారు సిద్ధంగా ఉంటారు.

ఒక సంఘం అన్యజనుల మధ్య సువార్తను ప్రకటించడానికి టెంట్‌మేకర్స్‌ను పంపించినప్పుడు, అది స్థానిక పరిచర్యకు కూడా గొప్ప ఉత్తేజాన్ని స్తుంది. తమ లోపలికి మాత్రమే చూసుకునే సంఘం (inward looking church), తమ సొంత సమస్యలలోనే చిక్కుకుపోతుంది. కానీ, ప్రపంచం వైపు చూసే, మిషన్ల పట్ల ఆసక్తి ఉన్న సంఘం (outward looking church) ఎల్లప్పుడూ అభివృద్ధి చెందుతుంది. విస్తరి స్తుంది. ఇది ఇయు, ఇఐయఫ్‌కు కూడా వర్తిస్తుంది!

**- బ్యూలా మోసెస్ మరియు డి.ఆర్. మోజస్**

డి.ఆర్.మోసెస్ ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌గా పని చేస్తున్నారు. ప్రస్తుతం వీరు ఎన్ఇఐయఫ్ చైర్‌పర్సన్‌గా, యుఇయస్ఐ బోర్డు మెంబర్‌గా ఉంటున్నారు. డి.ఆర్. మోజస్, బ్యూలా మోసెస్ గత 22 సంవత్సరాలుగా మధ్యప్రదేశ్‌లో టెంట్‌మేకర్స్‌గా పనిచేస్తున్నారు.

12వ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు, డి.ఆర్.మోసెస్‌కు మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (Ministry of HRD) నుండి 'ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం' లభించింది.




# దేవుని దర్శనం

దేవుని హృదయంలో నిలిచియున్న ఒక గొప్ప దర్శనం ఉంది. ఈ దర్శనం కేవలం భవిష్యత్తుకు సంబంధించినది కాదు, వర్తమానంలో మన ప్రతి అడుగుకూ దిశానిర్దేశం చేసే ఒక ఉన్నతమైన ప్రణాళిక. ఇది మానవాళి పట్ల దేవునికి ఉన్న అపరిమిత ప్రేమను, ఆయన సంకల్పాన్ని చాటిచెబుతుంది. మన జీవితాలను ఆయన దర్శనానికి అంకితం చేసుకున్నప్పుడు, మనం కేవలం మన సొంత ప్రయోజనాల కోసం కాకుండా, సృష్టికర్త యొక్క మహత్తర ప్రణాళికలో భాగస్వాములమవుతాము. దేవుని సంకల్పాన్ని అర్థం చేసుకోవడం, దానిలో మన పాత్రను గుర్తించడం ద్వారానే మన జీవితాలకు నిజమైన అర్థం, సంతృప్తి లభిస్తుంది.

## దేవుని దర్శనం

దేవుని దర్శనం రెండు విధాలుగా ఎప్పుడూ ఉంటుంది. ఈ రెండు దేవుని హృదయంలో లోతుగా పాతుకుపోయి, మానవాళి పట్ల ఆయనకున్న శాశ్వతమైన ప్రణాళికను వెల్లడిస్తాయి. ఒకటి ఆయన నిబంధన చేసుకున్న ప్రజలైన ఇశ్రాయేలీయుల పునరుద్ధరణ అయితే, రెండవది లోకంలోని ప్రతి జాతి, భాష, ప్రజానీకానికి సువార్తను అందించడం.

1. ఇశ్రాయేలీయులు తిరిగి కట్టబడటం
2. అన్యజనులు రక్షింపబడటం

దేవుని దర్శనం యొక్క ఈ రెండు ముఖ్యమైన భాగాలు ఆయన తన ప్రజలను, లోకాన్ని ఎలా చూస్తున్నారో స్పష్టం చేస్తాయి. ఇశ్రాయేలీయుల పునరుద్ధరణ ఆయన తన నిబంధనలకు కట్టుబడి ఉన్నాడని చూపిస్తే, అన్యజనుల రక్షణ ఆయన కృప ఎంత విస్తృతమైనదో తెలియజేస్తుంది.

### 1. ఇశ్రాయేలీయులు తిరిగి కట్టబడటం

దేవుని హృదయంలో ఇశ్రాయేలీయుల పట్ల ఒక లోతైన భారముంది. వారందరూ తిరిగి ఆయనతో సత్సంబంధాన్ని కలిగి ఉండాలని ఆయన ఆశిస్తున్నాడు. బైబిలు గ్రంథంలో ఇశ్రాయేలీయులు తరచుగా ఆరిపోయిన దీపాలుగా, లేదా తమ వెలుగును కోల్పోయిన వారిగా వర్ణించబడ్డారు. ఈ స్థితి కేవలం పురాతన ఇశ్రాయేలీయులకే కాదు, నేటి క్రైస్తవులకు

కూడా వర్తిస్తుంది. ముఖ్యంగా మన విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ వంటి నేటి తరం విశ్వాసులు, ఒకసారి క్రీస్తు వెలుగును పొందుకున్నప్పటికీ, తమ పరిచర్యలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ ఆ వెలుగును నిలబెట్టు కోలేక, వెలుగుతూ, ఆరిపోతూ ఉన్నారు.

అలాంటి దీపాన్ని సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని ఇక్కడ నొక్కి చెప్పబడింది. ఇది ఒక వ్యక్తిగత బాధ్యత. అయితే, దేవుని వాక్యం తీవ్ర మైన హెచ్చరికను ఇస్తుంది: ఒకసారి ఆత్మీయ వెలుగును పొంది, క్రీస్తును అనుభవించి, మళ్ళీ వెనుకకు తగ్గి పోతే, తిరిగి నూతనపరచబడటం (పశ్చాత్తాపపడి, నూతన జీవితంలోకి రావటం) అత్యంత కష్టం, కొన్నిసార్లు అసాధ్యమని హెబ్రీయులకు రాసిన పత్రిక సూచిస్తుంది (హెబ్రీ 6:4-6). ఇది దేవుని కృప లేదని కాదు, పాపం తీవ్రతను, దాని పర్యవ సానాలను ఇది వెల్లడిస్తుంది.

పంది బురదలోకి దొర్లినట్లు, కుక్క వాంతికి మరల తిరిగినట్లు (2 పేతు 2:22), కొందరు మళ్ళీ తమ పాత స్వభావాల వైపు, లోక సంబంధమైన పాపపు అలవాట్ల వైపు మళ్లుతున్నారు. ఇలాంటి వారిపట్ల ప్రభువు హృదయం ద్రవిస్తోంది, తన సేవకుల ద్వారా ఆయన తన ఆవేదనను తెలియజేస్తున్నాడు. ఆయన ప్రజలు పడిపోయిన స్థితి నుండి తిరిగి రావాలని ఆయన ఎంతగానో ఆశిస్తున్నాడు.

### పునరుద్ధరణ

ఎ. మొదటగా దీపాన్ని క్లీన్ చేయాలి

బి. ఒత్తిని సరి చేయాలి

సి. నూనె పోయాలి

డి. మరల వెలిగించాలి (వాక్యంతో)

ఆరిపోతున్న లేదా ఆరిపోయిన దీపాన్ని ఎలా పునరుద్ధరించాలో ఇక్కడ స్పష్టమైన ఆధ్యాత్మిక సూచనలు ఇవ్వబడ్డాయి. ఇది మన ఆత్మీయ జీవితంలో ఎలా తిరిగి వెలగానేదానికి చక్కటి ప్రణాళిక.

**ఎ. మొదటగా దీపాన్ని క్లీన్ చేయాలి:** దీపం శుభ్రంగా లేకపోతే అది సరిగా వెలగదు. అలాగే మన ఆత్మీయ జీవితంలో, మొదటగా పవిత్రపరుచుకోవాలి. అంటే, దేవుని సన్నిధిలో మనల్ని మనం పరిశుద్ధ పరచుకోవాలి.

**బి. ఒత్తిని సరి చేయాలి:** దీపం ఒత్తి కాలిపోయి, సరిగా లేకపోతే అది వెలుగును ఇవ్వలేదు. అలాగే మన స్వభావంలో ఉన్న దోషాలను సరిదిద్దుకోవాలి. నీలో ఉన్న అహంకారము, పాపము, అవిధేయత వంటివి సరిదిద్దబడాలి. దేవుని చేతిలో మట్టిలా మారాలి, ఆయన మనల్ని చెక్కాలి, మనలోని లోపాలను సరిచేయాలి.

**సి. నూనె పోయాలి:** దీపం వెలగాలంటే నూనె తప్పనిసరి. ఆత్మీయ జీవితంలో ప్రార్థన అనే నూనె పోయాలి. ఉపవాస ప్రార్థనలతో, కన్నీటి ప్రార్థనలతో, వ్యక్తిగత ప్రార్థనలతో దేవునితో మనం నిత్య సంబంధం కలిగి ఉండాలి. ప్రార్థన లేని జీవితం నూనె లేని దీపం లాంటిది.

**డి. మరల వెలిగించాలి (వాక్యంతో):** నూనె పోసిన తర్వాత దీపాన్ని తిరిగి వెలిగించాలి. అలాగే, వాక్యంతో మరలా వెలిగించాలి. దేవుని వాక్యమే మన పాదములకు దీపము, మన త్రోవకు వెలుగు. వాక్యం ద్వారానే మనం తిరిగి ఆత్మలో మండాలి.

ఇంకా, ఆత్మీయంగా బలపడటానికి కొన్ని కీల కమైన అభ్యాసాలు సూచించబడ్డాయి:

* **క్వయిట్ టైమ్ విత్ గాడ్:** దేవునితో ఏకాంతంగా గడపడం, వాక్యాన్ని ధ్యానించడం.
* **పిబియస్, ఫెలోషిప్ కలిగియుండడం:** వ్యక్తిగత బైబిలు అధ్యయనం చేయడం మరియు తోటి విశ్వాసులతో ఐక్యత, సహవాసం కలిగి ఉండడం.
* **బైబిల్ స్టడీస్‌కు, క్యాంపులకు హాజరుకావడం:** దేవుని వాక్యాన్ని నేర్చుకోవడానికి, ఆత్మీయంగా వృద్ధి చెందడానికి జరిగే బైబిల్ తరగతులలో, క్యాంపులలో పాలుపంచుకోవడం.

### దేవుడు నిన్ను ఎందుకు పునరుద్ధరించాలని ఆశిస్తున్నాడు?

కేవలం నీ వ్యక్తిగత ఆత్మీయ ప్రయోజనం కోసమే కాదు, నిన్ను ఒక నాయకుడిగా తీర్చిదిద్దాలని ఆయనకు ఆశ ఉంది, ఆలోచన ఉంది. నిన్ను శుద్ధి చేయబడిన దీపంగా మార్చి, అనేకులకు ఉపయోగకరంగా మార్చాలన్నదే ఆయన సంకల్పం. నీవు ఆయన చిత్తానికి లోబడితే, నిస్సందేహంగా దేవుడు నీ ద్వారా గొప్ప కార్యాలు చేస్తాడు.

### 2. అన్యజనులు రక్షింపబడటం

ఆత్మల రక్షణ పట్ల దేవునికి ఉన్న రెండవ హృదయ భారం ఇక్కడ స్పష్టంగా ఉంది. నీవు ఉన్న ప్రాంతంలో నీవు ఆత్మీయంగానూ, భౌతికంగానూ అభివృద్ధి చెందుతూనే ఉండాలి. అయితే, ఆ అభివృద్ధి కేవలం నీ కోసమే కాదు, నీ చుట్టూ ఉన్న వారికి నిన్ను ఒక దీవెనగా మార్చాలనేది దేవుని కోరిక.

నీవు ఉంటున్న ప్రాంతంలో నీవు గమనిస్తే, ఎన్నో కశాశాలలు, ఔట్‌రీచ్ ప్రాంతాలు ఉన్నాయి. ఈ ప్రాంతాలలో ఎంతో మంది విద్యార్థులు, ప్రజలు సువార్తను ఎన్నడూ వినని వారున్నారు. వారికి క్రీస్తు ప్రేమను, రక్షణ మార్గాన్ని అందించాల్సిన గొప్ప బాధ్యత మనపైనే ఉంది.

నీ వ్యక్తిగత ఆత్మీయ జీవితాన్ని సరిదిద్దుకోవడానికి ప్రభువుకు ఇన్ని సంవత్సరాలు పట్టింది. ఇప్పుడు, అసలు వెలుగును చూడని, వెలిగించబడని ఎన్నో కళాశాలలు, అసంఖ్యాకమైన విద్యార్థులు ఈ సంవత్సరం నీ ద్వారా వెలుగు పొందాలని ఎదురు చూస్తున్నాడు. “మీరు లోకానికి వెలుగైయున్నారు” అని ప్రభువైన యేసు స్వయంగా అన్నాడు. కాబట్టి, నీవు ఉన్న ప్రాంతంలో, నీ కళాశాలలో, నీవు పని చేస్తున్న చోట వెలుగుగా ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు. ఇది ప్రభువు ఆవేదన! ఈ ఆవేదనను మనం గ్రహించి, ఆయన సంకల్పాన్ని నెరవేరుద్దాం. నిన్ను శుద్ధి చేసుకుని, వెలుగుగా మారి, అనేకులకు ఆశీర్వాదకరంగా ఉంటావని దేవుడు ఆశిస్తున్నాడు. ఆమేన్!

– రవి కుమార్, ఖమ్మం

* * * * * *





UESI TELANGANA

**Hearts & Hands**

**(Contributing to the Cause)**

**“BE STRONG AND DO THE WORK” -1 CHRONICLES 28:10**

We humbly come before you with a special request for prayer. As we set out on a significant mission to expand and improve our facilities, we are reminded of the Lord's call to be strong and faithful in our work.

We ask for your fervent prayers for these specific projects:

- **Second Floor Hall:** Costing an estimated Rs. 91 lakhs, this project covers a plinth area of 5,327 sq. ft. and a slab area of 7,300 sq. ft.
- **Caretaker's Quarter:** Estimated cost is Rs. 6 lakhs.
- **Internal Roads:** Estimated cost is Rs.11 lakhs.
- **Water Recycling Plant:** Estimated cost is Rs. 2 lakhs.
- **Beautification:** Estimated cost is Rs. 3 lakhs.
- **Maheswaram Finishing:** This includes internal and external plastering, doors, windows, and the compound wall, with an estimated cost of Rs.12 lakhs.

The total estimated cost for all projects is **Rs.1.25 Crores.**

We are aiming to complete the second floor hall within one year. Pray for wisdom, skilled labor, and divine provision to see this vision through.

- G. Varaprasad, Property Secretary, UESI-TG



# నిజమైన విశ్వాసం మతం కంటే ఎక్కువ

*(తరువాయి భాగం)*

**6. వ్యక్తిగతంగా యేసును తెలుసుకోవడం, ఆయన ప్రేమను అనుభవించడం ఎంత ముఖ్యం?**

విశ్వాసికి ఉన్న ఒకే ఒక లక్ష్యం యేసును వ్యక్తిగతంగా తెలుసుకోవడమే. దీనికి విశ్వాసం, ప్రార్థన, బైబిల్ అధ్యయనం, ఆయన బోధనల ప్రకారం జీవించడం వంటివి అవసరం. మరింత వ్యక్తిగతంగా యేసును తెలుసుకోవాలంటే, మనం ప్రార్థనలో ఎక్కువ సమయం గడపాలి. ధ్యానించాలి, ప్రతిరోజు ఆయన బోధనలను పాటించాలి. ఈ ప్రక్రియలో ఆయనను, ఆయన స్వభావాన్ని, ఆయన గుణగణాలను తెలుసుకోవాలి, అర్థం చేసుకోవాలి. లేఖనాల ద్వారా మరియు ప్రార్థన ద్వారా ఆయన స్వరాన్ని వినాలి. ఆయన మాదిరిని అనుసరించడానికి కృషి చేయాలి.

యేసు గురించి మరింత తెలుసుకోవడానికి, ఆయన చరిత్రను, దైవశాస్త్రాన్ని, తత్వశాస్త్రాన్ని మరియు అపోలోజెటిక్స్ (క్రైస్తవ సిద్ధాంతాల వివరణ) ను కూడా అధ్యయనం చేయవచ్చు. దేవుని మార్గంలో ఎదుగుటకు తోడ్పడే విశ్వాసులతో సహవాసం చేయడం చాలా ముఖ్యం. సంఘ కార్యక్రమాలలో పాల్గొనాలి. ఇతరులకు మీ అనుభవాలను పంచుకోవడానికి, నిజమైన దేవుడైన యేసు గురించి తెలుసుకోమని వారిని ఆహ్వానించడానికి వెనుకాడకూడదు. ఎందుకంటే మనం ఒక్కరం మాత్రమే యేసును సంపూర్ణంగా తెలుసుకోలేమని గుర్తించుకోవాలి. మన జీవితంలోని ప్రతి విషయంలో ఆయన సహాయం, పరిశుద్ధాత్మ మార్గదర్శకత్వం కోసం ఆయనను అడగాలి.

ఆరాధన అనేది దేవుని సన్నిధిని మనం అనుభవించే సమయం. ఈ సమయం ఆధ్యాత్మిక ఎదుగుదలకు మరియు మార్పుకు దారి తీస్తుంది. ఆరాధన మన జీవితంలో మార్గదర్శకత్వం, దేవుని చిత్తాన్ని తెలుసుకోవడం, స్వస్థత, క్షమాపణ, స్వేచ్ఛ మరియు ఆధ్యాత్మిక స్పష్టత వంటి విషయాలలో గొప్ప మార్పును తీసుకువస్తుంది.

ఇతరులకు స్వార్థరహితంగా సేవ చేయాలనే యేసు మాదిరిని అనుసరించడం ఆయన పట్ల మనకున్న ప్రేమను వ్యక్తపరచే ఒక స్పష్టమైన మార్గం. ఇది ఆయనకు మహిమను తీసుకు వస్తుంది. ముఖ్యంగా అవసరంలో ఉన్న వారికి సేవ చేయడం యేసు చూపిన ప్రేమ మరియు కరుణను మన హృదయాలలో నింపుతుంది. ఈ విధంగా ఆయన ప్రేమను మనం లోతుగా అను భవించగలం. యేసుతో ఈ ఆత్మీయ సాన్నిహిత్యం మన జీవితంలో ఆయన ప్రేమను గుర్తించి, ఆయనకు ప్రేమతో, విధేయతతో స్పందించడానికి సహాయపడుతుంది.

యేసు ఆజ్ఞలను పాటించడం అనేది నియమ బద్ధత కాదు. అది ఆయన త్యాగానికి మనం చూపించే కృతజ్ఞత. విధేయత అనేది యేసుతో ఉన్న ప్రేమ సంబంధంలో సహజమైన భాగం. ఆయనను మనం ప్రేమిస్తున్నామని మరియు ఆయన చిత్తం ప్రకారం జీవించాలనే మన కోరికను అది చూపిస్తుంది. ఈ విషయాలను చురుకుగా ఆచరించడం ద్వారా మనం యేసు ప్రేమను లోతుగా అర్థం చేసుకోగలం, అను భవించగలం, మన జీవితాలను మార్చుకోగలం మరియు మన విశ్వాసాన్ని దృఢపరచుకోగలం. యేసుతో వ్యక్తిగత సంబంధంలో విశ్వాసాన్ని పాటించడం వల్ల విశ్వాసులు తమ విశ్వాసాన్ని నిజాయితీగా జీవించడానికి ప్రేరేపించబడతారు. ఈ విశ్వాసాన్ని తమ దైనందిన జీవితంలో ఆయన ప్రేమను మరియు బోధనలను పాటించడం ద్వారా ఇతరులకు చూపిస్తారు. ఇందులో ఆయన మాదిరిని అనుసరించడం, ఆయన చిత్తాన్ని వెదకడం మరియు ఆయన సందేశాన్ని ఇతరులతో పంచుకోవడం వంటివి ఉంటాయి.

తొందరపాటు మన జీవితంలో గొప్ప పోరాటం. నేను నెమ్మదిగా ఉన్నప్పుడు మరియు దేవుని కోసం సమయం కేటాయించినప్పుడు కూడా మన ఆలోచనలు వేగంగా పరుగెత్తుతాయి. తొందరపాటు పరిశుద్ధాత్మను అణచివేస్తుంది. కాబట్టి మనం తొందరపాటును తొలగించాలి. దేవుని ప్రేమను అనుభవించడానికి నిరంతరంగా ఆయనను వెదకాలి మరియు స్వరాన్ని వినాలి. పరిశుద్ధాత్మ శక్తి ద్వారా దేవుడు మన అంతరంగంలో మనల్ని బలపరచాలని పౌలు ప్రార్థించాడు. బైబిలు చదవడం, ప్రార్థించడం మరియు ఈ సత్యాలను మన హృదయాల్లోకి తీసుకోవాలని తన శక్తితో పౌలు ప్రార్థించాడు. ఇది బైబిల్ ధ్యాన పద్ధతి. దేవుని ప్రేమను మాత్రమే కాకుండా, క్రీస్తు ప్రేమను మనం గ్రహించాలని పౌలు ప్రార్థించాడు. ఆయన మన పట్ల చూపిన ప్రేమను గుర్తుంచుకోవడానికి సిలువను ధ్యానించమని పౌలు నొక్కి చెప్పాడు. క్రీస్తు ప్రేమ ఎంత విస్తారమైనదో, ఎంత పొడవైనదో, ఎంత లోతైనదో, ఎంత ఎత్తైనదో మనం గ్రహించడానికి పరిశుద్ధాత్మ శక్తి కలిగి యుండాలని ప్రార్థించాడు.

కాబట్టి మనం క్రమం తప్పకుండా ప్రార్థన చేయాలి, బైబిలు చదవాలి, బైబిలును అధ్యయనం చేయాలి. దేవుని స్వరాన్ని వినాలి మరియు ఆయనకు విధేయత చూపించాలి. యేసును మన మాదిరిగా అనుసరించాలి, ఆయన బోధనలను మన జీవితంలో చురుకుగా అన్వయించుకోవాలి. సహవాసాన్ని వెదకాలి, సాక్ష్యం చెప్పాలి. ఇతర విశ్వాసులతో సంబంధాలు పెట్టుకోవాలి, మన విశ్వాసాన్ని పంచుకోవాలి. వినయంతో కూడిన హృదయాన్ని పెంపొందించుకోవాలి మరియు విశ్వాసముంచాలి. ఈ విషయాలను నిలకడగా

పాటించడం ద్వారా మనం యేసుతో లోతైన, మరింత వ్యక్తిగత సంబంధాన్ని ఏర్పరచుకోవచ్చు. మన జీవితంలో ఆయన ప్రేమను, కృపను మరియు మార్గదర్శకత్వాన్ని అనుభవించవచ్చు. వ్యక్తిగతంగా యేసును తెలుసుకోవడం మరియు ఆయన ప్రేమను అనుభవించడం క్రైస్తవ విశ్వాసానికి చాలా అవసరం. ఇది మనకు గొప్ప మార్పును, ప్రయోజనాన్ని మరియు నిత్యజీవాన్ని అందిస్తుంది. ఇది కేవలం తెలివితేటలతో కూడిన అవగాహన లేదా మతపరమైన ఆచారాలకు అతీతమైన సంబంధం. ఇది మన ఆధ్యాత్మిక జీవితాన్ని లోతుగా ప్రభావితం చేస్తుంది. ఒక వ్యక్తి తనను తాను మరియు ఈ లోకాన్ని ఎలా చూస్తాడో దాన్ని మార్చేస్తుంది. ఈ వ్యక్తిగత సంబంధం బలాన్ని, క్షమాపణను, భద్రతా భావాన్ని అందిస్తుంది. చివరికి ఒక వ్యక్తి వ్యక్తిత్వాన్ని, ప్రవర్తనను తీర్చి దిద్దుతుంది.

### మార్పు మరియు ప్రయోజనం

యేసుతో వ్యక్తిగత సంబంధం ఆధ్యాత్మిక మార్పుకు దారితీస్తుంది. ఇది ఒక వ్యక్తి యొక్క ఆలోచనలను, భావాలను, క్రియలను ప్రభావితం చేస్తుంది. ఇది జీవితానికి ఒక ప్రయోజనాన్ని, అర్థాన్ని అందిస్తుంది. ఇది విశ్వాసులకు వారి దైనందిన జీవితంలో మరియు నిత్యజీవానికి మార్గదర్శనం చేస్తుంది. యేసును తెలుసుకోవడం జీవితంలోని సవాళ్ళను అధిగమించడానికి మరియు గత తప్పులకు క్షమాపణను కనుగొన డానికి శక్తినిస్తుంది. ఆయన అంచనాలను అందుకోనప్పుడు కూడా దేవుని ప్రేమను, కరుణను, అంగీకారాన్ని విశ్వాసులు అనుభవించడానికి ఇది సహాయపడుతుంది. యేసు ద్వారా వెల్లడి చేయబడిన దేవుని ప్రేమ, లోతైన భద్రత, నిరీక్షణను అందిస్తుంది. అస్థిరంగా అనిపించే ఈ ప్రపంచంలో ఇది ఓదార్పును మరియు భరోసాను ఇస్తుంది. ఈ ప్రేమ ఆయన విలువలను మరియు బోధనలను ప్రతిబింబించే జీవితాన్ని గడపాలనే కోరికను ప్రేరేపిస్తుంది. యేసుతో వ్యక్తిగత సంబంధం ద్వారా, విశ్వాసులు దేవుని ప్రేమ, కరుణ మరియు కృప వంటి ఆయన గుణగణాలను లోతుగా అర్థం చేసుకుంటారు. ఈ జ్ఞానం విశ్వాసులు తమ విశ్వాసంలో ఎదగడానికి మరియు తమ జీవితాలను ఆయన చిత్తానికి అనుగుణంగా మలచుకోవడానికి సహాయపడుతుంది. యేసుతో వ్యక్తిగత సంబంధం విశ్వాసులు తమ విశ్వాసాన్ని నిజాయితీగా జీవించడానికి ప్రేరేపిస్తుంది. తమ దైనందిన జీవితంలో ఆయన ప్రేమను మరియు బోధనలను చూపడానికి సహాయపడుతుంది. ఇందులో ఆయన ఆదర్శాన్ని అనుసరించడం, ఆయన చిత్తాన్ని వెదకడం మరియు ఆయన సందేశాన్ని ఇతరులకు పంచుకోవడం వంటివి ఉంటాయి. చివరిగా, మన దైనందిన జీవితంలో యేసును వ్యక్తిగతంగా తెలుసుకోవడం మరియు ఆయన ప్రేమను అనుభవించడం అనేది ఒక గొప్ప అనుభవం. ఇది విశ్వాసులను అంతరంగం నుండి మారుస్తుంది. ఇది ఉద్దేశ్యం, నిరీక్షణ మరియు శాశ్వత ప్రాముఖ్యత కలిగిన జీవితాన్ని అందిస్తుంది.

### 7. క్రీస్తుతో ఉన్న సంబంధం మన జీవితాలను ఎలా మారుస్తుందో కొన్ని ఉదాహరణలు

**ఎ) సెయింట్ అగస్టీన్:** సెయింట్ అగస్టీన్ ప్రపంచంలోని గొప్ప పాపిగా పిలువబడ్డాడు. క్రీస్తుతో ఉన్న వ్యక్తిగత సంబంధం వల్ల అతని జీవితం పూర్తిగా మార్చబడింది. ఆధ్యాత్మిక మార్పు ద్వారా అతను క్రీస్తును అంగీకరించి, తన

జీవితాన్ని దేవుని సేవకు అంకితం చేయడంతో ఒక పరిశుద్ధుడిగా మారాడు. మొదట్లో, అతను తెలివైన వాడైనప్పటికీ, కేవలం ప్రాపంచిక విషయాలపై ఆసక్తి గల యువకుడు. పాపపు జీవితాన్ని గడిపి, క్రైస్తవం స్వీకరించకముందు అనేక తత్వాలను అనుసరించాడు. పౌలు రచనల వల్ల అతను ఎంతగానో ప్రభావితుడయ్యాడు. ఒక చిన్నపిల్లవాడి స్వరం "తెరిచి చదువు" అని పలికినప్పుడు, అది అతని జీవితంలో ఒక గొప్ప మలుపుకు దారితీసింది. ఆ స్వరం అతన్ని బైబిల్ తెరిచి రోమీయులకు పౌలు రాసిన పత్రికను చదవడానికి ప్రేరేపించింది. ఇది అతని మార్పుకు దారితీసింది. అతను పాపిగా నుండి పవిత్రుడిగా మారాడు. ఈ పరివర్తన అతని జీవితంలో యేసుక్రీస్తు శక్తిని స్పష్టం చేస్తుంది. యేసుక్రీస్తుతో అగస్టిన్‌కు ఏర్పడిన బంధం ద్వారా అతని ప్రపంచం పూర్తిగా సరికొత్తగా మారింది. యేసుక్రీస్తుతో ఏర్పడిన అనుబంధం యొక్క శక్తి అనంతమైనది.

**బి) జార్జ్ వైట్‌ఫీల్డ్:** జార్జ్ వైట్‌ఫీల్డ్ ఒక ఆంగ్లికన్ బోధకుడు, సువార్తికుడు. ఆయన శక్తివంతమైన ప్రసంగాలు, ఆసక్తికరమైన సువార్త ప్రకటనల ద్వారానే అమెరికాలోని వలస ప్రాంతాలలో మొట్టమొదటి గొప్ప ఆధ్యాత్మిక పునరుజ్జీవనం రగిలింది. దీన్ని అతను ప్రజలను ఆకట్టుకునే ప్రసంగాలు, వ్యక్తిగత మరియు అనుభవపూర్వక విశ్వాసంపై దృష్టి పెట్టడం, బైబిలు సత్యాలను దైనందిన జీవితానికి ఎలా వర్తింపజేయాలో స్పష్టంగా బోధించడం ద్వారా సాధించాడు. దేవుని వాక్యం అతని జీవితాన్ని పూర్తిగా మార్చివేసింది. ఆ ప్రభావంతోనే అమెరికాలోని వలస ప్రాంతాలు మార్చబడ్డాయి. నిజంగా, క్రీస్తుతో అతనికున్న సంబంధం అద్భుతమైనది.

## 8. ఆచారాలకు అతీతంగా దేవునితో లోతైన సంబంధాన్ని వెదకాలి

దేవునితో లోతైన సంబంధాన్ని ఏర్పరచుకోకుండా మనల్ని కొన్ని విషయాలు దూరం చేస్తాయి. అవి దేవుని గురించి మరింత తెలుసుకోవాలనే కోరిక లేకపోవడం, మన ఉద్దేశాల నుండి మనల్ని దూరం చేసేవి, తమను తాము పరిశుభ్రపరచుకోవడానికి ఇష్టపడకపోవడం, గతం తాలూకు బాధలు, ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించడం, గర్వం, నేను గొప్పవాడిననే భావం, ఓర్పు లేక పోవడం, అన్నీ తెలుసుకోవాలనే కోరిక, ఇతరులను సంతోషపెట్టడం, ఆత్మసంతృప్తి మరియు డబ్బుపై ప్రేమ. దేవునికి దూరంగా ఉంచే కొన్ని అడ్డంకులు:

- **ఎ) సాంస్కృతిక అడ్డంకి:** "బైబిల్ నిజమని ఎలా నమ్ముతాం?" వంటి ప్రశ్నలు మన విశ్వాసాన్ని సవాలు చేయగలవు.
- **బి) మానసిక అడ్డంకి:** బాధలు తరచుగా మనల్ని దేవునిపై నమ్మకం నుండి దూరం చేస్తాయి.
- **సి) ప్రవర్తనాపరమైన అడ్డంకి:** పరిశుద్ధ జీవితానికి దేవుడు పిలుస్తున్నాడని తెలిసినా, తమ సొంత ప్రమాణాలతో జీవించాలనుకునే వారు యేసును తిరస్కరిస్తారు.
- **డి) సాంస్కృతిక అడ్డంకి:** కొన్ని అపోహలు నమ్మకానికి అడ్డుగా ఉంటాయి. ఉదాహరణకు, అమెరికాలో క్రైస్తవుడు అంటే శ్వేతజాతి వారే, రిపబ్లికన్లే లేదా కన్జర్వేటివ్‌లే అని అనుకోవడం తప్పు. యేసు ప్రతి సంస్కృతిని తన లోకి ఆహ్వానిస్తున్నాడు.
- **ఇ) ఆధ్యాత్మిక అడ్డంకి:** మనిషి హృదయాన్ని మార్చగలిగేది దేవుని పరిశుద్ధాత్మ మాత్రమే. క్రైస్తవులుగా మనం శిష్యులను తయారు

చేయడానికి పిలవబడ్డాం కానీ, ప్రజలను మార్చగల సామర్థ్యం మనకు లేదు. ఇదొక ఆధ్యాత్మిక యుద్ధం.

## ముగింపు

క్రీస్తుతో లోతైన బంధం అంటే కేవలం మత పరమైన ఆచారాలకు కట్టుబడి ఉండటం కాదు. అది వ్యక్తిగతమైన, ప్రేమపూర్వకమైన సంబంధం. ఆచారాలు మన విశ్వాసానికి అర్థవంతమైన వ్యక్తీకరణలు కావచ్చు. కానీ క్రీస్తుతో నిజమైన అనుబంధం విశ్వాసం ద్వారా వస్తుంది. వ్యక్తిగత ప్రార్థన, బైబిల్ అధ్యయనం, ఆయన బోధనల ప్రకారం జీవించడానికి చురుకుగా ప్రయత్నించడం ద్వారా ఈ బంధం బలపడుతుంది. వ్యక్తిగత సంబంధమే మరింత లోతైనది.

మనం కేవలం పనులపైనే కాదు, మన హృదయంపై దృష్టి పెట్టాలి. దేవుడు మన హృదయాలతో సంబంధాన్ని కోరుకుంటాడు, కేవలం మత పరమైన ప్రవర్తనను బయటికి చూపించడాన్ని కాదు. ఆచారాలను పాటించడం ద్వారా కాకుండా, క్రీస్తుపై విశ్వాసం ద్వారా మాత్రమే ఆధ్యాత్మిక ఎదుగుదల వస్తుంది. క్రీస్తుతో మన బంధం ప్రత్యేకమైనది, వ్యక్తిగతమైనది. ఇది ప్రార్థన ద్వారా వ్యక్తిగత సంభాషణను, ఆయన వాక్యంపై ధ్యానం చేయడాన్ని కలిగి ఉంటుంది. ఈ పద్ధతులు దేవుని పై నిజమైన ప్రేమ నుండి రావాలి. ఆ ప్రేమకు వ్యక్తీకరణగా ఉండాలి, దానికి ప్రత్యామ్నాయం కాకూడదు.

క్రీస్తుతో ఉన్న సంబంధం ఒక వ్యక్తి జీవితాన్ని మార్చగల శక్తిని కలిగి ఉంది. ఇది వ్యక్తిగత ఎదుగుదలకు, ప్రవర్తనలో మార్పుకు, దేవుని చిత్తాన్ని లోతుగా అర్థం చేసుకోవడానికి దారి తీస్తుంది.

విలియం టెంపుల్ వివరించినట్లుగా, మన పూర్తి వ్యక్తిత్వంతో దేవుని ఆరాధించడం అనేది మన పూర్తి వ్యక్తిత్వాన్ని దేవునికి అప్పగించడం. ఇది మన అంతరాత్మను ప్రేరేపించడం, మన మనసుకు పోషణను ఇవ్వడం, ఊహను శుద్ధి చేయడం, హృదయాన్ని తెరవడం, సంకల్పాన్ని అప్పగించడం వంటివి ఉంటాయి. ఆరాధన కేవలం ఒక ఆచారం మాత్రమే కాదు; ఇది ఆత్మసంతృప్తిని పరిష్కరించి దేవునికి దగ్గర చేసే లోతైన, మార్పు తెచ్చే అనుభవం అని ఆయన నొక్కి చెప్పారు. కాబట్టి, మన జీవితాలలో ఎంత వ్యయమైనా, ఆయన అద్భుతమైన మహిమ కోసం మన మనస్సాక్షిని, మనస్సును, ఊహను, హృదయాన్ని మరియు సంకల్పాన్ని సమర్పించాలి. ఇదే మన జీవితానికి అంతిమ అర్థం.

"నాయందు నిలిచియుండుడి, నేను మీ యందు నిలిచియుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచియుంటేనే గాని తనంతట తానే యేలాగు ఫలింపదో... మీరు బహుగా ఫలించుట వలన నా తండ్రి మహిమపరచబడును; ఇందువలన మీరు నా శిష్యులగుదురు" (యోహాను 15:4-8).

"మతం మనల్ని అంధులను చేస్తుంది, సత్యం మనల్ని విముక్తులను చేస్తుంది"

– డా. విశాల్ మంగల్వాడి.

## రిఫరెన్స్


1. రీజనబుల్ ఫెయిత్ – డా. విలియం లేన్ క్రెయిగ్
2. "చెక్ లిస్ట్ జీసస్" – జెరెమీ ఎ. వాకర్
3. "సిటీ ఆఫ్ గాడ్" – అగస్టిన్ ఆఫ్ హిప్పో.



**– డా. బి. విశాల్ రాజా జఖరియాస్**

ఎం.టెక్, పి.హెచ్.డి (పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్),

అర్బన్ అండ్ ప్రీమియర్ – సెక్రటరీ.



# రాహాబు

## (విలువైన విశ్వాసం అభ్యాసం చేసిన వనిత)

రక్షణ పొందిన తర్వాత, చాలామంది విశ్వాసులు తమ విశ్వాసాన్ని క్రియల ద్వారా వ్యక్తపరచడానికి భయపడుతూ, రహస్యంగానే కొనసాగుతుంటారు. అయితే, క్రియలు లేని విశ్వాసం నిష్ప్రయోజనం అని బైబిల్‌లో వ్రాయబడింది (యాకోబు 2:26). యెహోషువ గ్రంథంలో కనిపించే రాహాబు అనే కనానీయురాలైన వేశ్య ఇందుకు ఒక గొప్ప ఉదాహరణ. యెరికో పట్టణపు ప్రాకారం మీద నివసించే ఆమె, దేవుని అద్భుత కార్యాల గురించి విని, ఆయనపై బలమైన విశ్వాసం ఉంచింది. ఆ విశ్వాసంతోనే ఇద్దరు ఇశ్రాయేలీయుల వేగులవారిని దాచిపెట్టి, తన ప్రాణాన్ని పణంగా పెట్టింది. దాని ఫలితంగా, తనతో పాటు తన కుటుంబాన్ని కూడా కాపాడుకోగలిగింది.

నిర్గమకాండంలో షిఫ్రా, పూయా అనే హెబ్రీ మంత్రసానులు దేవునికి భయపడి, ఫరో ఆజ్ఞను ధిక్కరించి ఇశ్రాయేలీయుల మగపిల్లలను బ్రతికించినందున, దేవుడు వారికి వంశాభివృద్ధి కలిగించాడు (నిర్గమ 1:17,21). అదేవిధంగా, రాహాబు యెరికో రాజుకు భయపడకుండా ఇద్దరు వేగులవారిని దాచిపెట్టడం వల్ల, ఆమె ఇశ్రాయేలీయుల మధ్య నివసించి ఒక కొత్త జీవితాన్ని ప్రారంభించింది.

### దేవుని వాగ్దానంపై రాహాబు విశ్వాసం

నూను కుమారుడైన యెహోషువ ఇద్దరు మనుష్యులను యెరికోను వేగు చూడమని రహస్యంగా పంపిస్తాడు (యెహో 2:1-21). వారు రాహాబు ఇంటికి చేరుకోగానే, ఆమె వారిని తన మిద్దె మీది జనపకట్టెలో దాచిపెడుతుంది.

యెరికో రాజు పంపిన మనుషులు ఆ వేగుల వారి కోసం ఆమె ఇంట్లో వెతికినా వారు దొరకక పోవడంతో తిరిగి వెళ్లిపోతారు. ఆ తర్వాత రాహాబు వేగులవారితో మాట్లాడి, దేవుని గొప్పతనం గురించి, ఆయన అద్భుతాల గురించి తాను విన్న విషయాలను వివరిస్తుంది. ఐగుప్తులో దేవుడు చేసిన గొప్పకార్యాలు, ఆయన ఇశ్రాయేలీయుల పక్షాన చేసిన యుద్ధాలు విన్నప్పుడు యెరికో ప్రజల గుండెలు కరిగిపోయాయని, యెహోవా దేవుడే ఆకాశమందును, భూమియందును దేవుడని, ఇశ్రాయేలీయుల యెదుట ఎట్టి మనుష్యులకు ధైర్యమేమాత్రము ఉండదని తన విశ్వాసాన్ని ధైర్యంగా వారికి వెల్లడిస్తుంది.

పట్టణాన్ని స్వాధీనం చేసుకున్నప్పుడు తనను, తన కుటుంబాన్ని నాశనం చేయవద్దని ఆమె వేడుకుంటుంది. అందుకు వారు అంగీకరించి, ఒక ఎఱ్ఱని దారాన్ని ఆనవాలుగా కిటికీకి కట్టమని చెబుతారు. ఆ కిటికీ గుండా త్రాడు సాయంతో వారిని కిందకు దించి సురక్షితంగా పంపిస్తుంది.

## యెరికో పతనం, రాహాబు రక్షణ

యెహోషువతో పాటు యాజకులు యెహోవా మందసాన్ని ఎత్తుకుని యెరికో చుట్టూ ఆరు రోజుల పాటు రోజుకు ఒకసారి చొప్పున ప్రదక్షిణ చేస్తారు. ఏడవ రోజున ఏడుసార్లు పట్టణం చుట్టూ తిరిగి, యాజకులు బూరలు ఊది, ప్రజలు కేకలు వేయగానే యెరికో ప్రాకారాలు కూలిపోతాయి. ప్రజలందరూ పట్టణంలోకి ప్రవేశించి, అందులో ఉన్న ప్రతిదాన్నీ కత్తివాత సంహరిస్తారు. అయితే, వేగులవారు రాహాబును, ఆమె యింటివారందరిని వెలుపలికి తీసుకువస్తారు. ఆ తర్వాత పట్టణాన్ని అగ్నితో కాల్చివేస్తారు. వెండి, బంగారం, ఇత్తడి, ఇనుప పాత్రలను మాత్రం యెహోవా మందిర ధనాగారంలో ఉంచుతారు. అప్పటినుండి రాహాబు ఇశ్రాయేలీయుల మధ్య నివసిస్తుంది.

పాత నిబంధనలో రాహాబు పేరు మళ్లీ కనిపించక పోయినా, కొత్త నిబంధనలో మత్తయి సువార్త 1:5లో ఆమె ప్రస్తావన ఉంది. “శల్మాను రాహాబునందు బోయజును కనెను” అని అక్కడ వ్రాయబడింది. యాకోబు 2:25 ప్రకారం, క్రియల మూలంగా రాహాబు నీతిమంతురాలిగా పరిగణించబడింది. ఆమె ఇశ్రాయేలీయుల మధ్య నివసించడం, యేసుక్రీస్తు వంశావళిలో ఉన్న బోయజుకు తల్లి కావడం ఆశ్చర్యకరమైన విషయం.

## రాహాబు జీవితం నుండి నేర్చుకోవాల్సిన పాఠాలు

* యెరికో ప్రజలందరూ ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా గొప్పకార్యాలను విన్నప్పటికీ, రాహాబు వలె ఎవరూ ఆయన యందు విశ్వాసముంచలేదు.
* తన జీవితాన్ని, ప్రాణాన్ని పణంగా పెట్టి దేవుని ప్రజలకు సహాయం చేసింది.
* దేవునిపై దృఢమైన విశ్వాసంతో ఒక కొత్త జీవితాన్ని ప్రారంభించింది, తద్వారా దేవుడు ఆమెకు ఒక చక్కటి కుటుంబాన్ని అనుగ్రహించాడు.
* శల్మాను భార్యగా, బోయజు తల్లిగా దేవుని ప్రణాళికలను అర్థం చేసుకుని తన జీవితాన్ని, కుటుంబాన్ని చక్కగా కట్టుకుంది.
* ఎలీమెలెకు-పెరెసు వంశావళి నుండి బోయజు ద్వారా ఓబేదు, యెష్షయి, దావీదు,

చివరికి యేసుక్రీస్తుకు జన్మించడం నిజంగా ఆశీర్వాదమే.

* ఇశ్రాయేలీయులకు తెలిసినంత ధృడంగా రాహాబుకు ధర్మశాస్త్రం తెలియకపోయినా తన కుమారుడైన బోయజును ఎంతో దైవికమైన క్రమశిక్షణలో పెంచగలిగింది.
* బోయజు నీతి, నిజాయితీ, యదార్థత, పరిపూర్ణత కలిగిన వ్యక్తిగా పెరిగాడు. ఇది ఒక తల్లిగా రాహాబు ఎంత ప్రయాసపడిందో తెలియ జేస్తుంది.
* ఆమె పాత జీవితాన్ని బట్టి బాధపడలేదు, తల్లిదండ్రులను నిందించలేదు, కానీ దేవునిపై విశ్వాసంతో ధైర్యంగా ముందుకు సాగింది.
* తనకు తెలిసిన, అప్పుడే కొత్తగా నేర్చుకున్న ధర్మశాస్త్ర విషయాలను పాటిస్తూ, తన కుమారుడైన బోయజును ఆత్మీయ, నైతిక విలువలున్న వ్యక్తిగా తీర్చిదిద్దింది.
* రాహాబు తన పాత జీవితం, పాపాలు తన కుమారుడిపై ప్రభావం చూపకూడదని ప్రార్థించి ఉండవచ్చు.
* భవిష్యత్తు గురించి భయం లేకుండా దేవునిపై స్థిరమైన విశ్వాసంతో తన కుటుంబాన్ని కట్టుకుంది.
* మాటలు, నిందలు, తిరస్కారాలు, అవమానాలు అపహాస్యం, ఎగతాళి ఎన్ని ఎదురైనా పట్టించు కోకుండా ముందుకు సాగింది.

**ముగింపు**

రక్షణ పొందిన తర్వాత, మన పాత జీవితాన్ని, కుటుంబ నేపథ్యాన్ని గురించి ఎక్కువగా ఆలోచించి అపరాధభావనతో కృంగిపోకూడదు. సాతాను ఇతరుల ద్వారా మన పాత జీవితాన్ని గుర్తుచేసి బాధపెట్టడానికి ప్రయత్నించవచ్చు, కానీ మనం దేవుని వాక్య నిశ్చయతతో ముందుకు సాగాలి. పాపంలో ఉన్న రాహాబు, పాపం నుండి విముక్తి పొందిన తర్వాత ప్రకాశవంతమైన వ్యక్తిత్వం గల స్త్రీగా, భార్యగా, తల్లిగా జీవించింది.

దేవునిపై నమ్మకం ఉంచి, వేగులవారిని చేర్చు కోవడం వల్ల అవిధేయులతో పాటు నశించక విశ్వాసవీరుల జాబితాలో చేరింది (హెబ్రీ 11:31). బైబిల్‌లో ఆమె గురించి తక్కువగా వ్రాయబడి నప్పటికీ, బోయజు జీవితాన్ని పరిశీలించినప్పుడు ఒక తల్లిగా ఆమె ఎంత ప్రయాసపడి, తన కుమారుడిని గొప్ప వ్యక్తిగా తీర్చిదిద్దిందో అర్థం చేసుకోవచ్చు.

మనం ఇతరుల వ్యక్తిగత నేపథ్యాలను బట్టి చిన్నచూపు చూడకూడదు, సూటిపోటి మాటలతో వారిని ఇబ్బంది పెట్టకూడదు. ఒకవేళ అలా చేస్తే, దేవుడు మనకు రావలసిన ఆశీర్వాదాలను ఇతరులకు బదిలీ చేయవచ్చు. మనం మన విశ్వాసాన్ని ఆచరణలో చూపినప్పుడు, మన గతంతో సంబంధం లేకుండా దేవుడు మనలను తన పని కోసం వాడు కుంటాడు.

కుటుంబ నేపథ్యాలను బట్టి తిరస్కారం పొంది నప్పటికీ బాధపడకుండా, దేవుని భయంతో, భక్తితో పిల్లలను పెంచడానికి ఆయన కృప మనకు లభించును గాక! క్రియలతో కూడిన అట్టి విశ్వాసం దేవుడు మనకందరికీ అనుగ్రహించును గాక!

– **త్రివేణి శ్రీను,** రామాంతపూర్ జోన్, హైదరాబాద్



# బిల్ బ్రైట్

(1921 – 2003)

## క్యాంపస్ క్రూసేడ్ వ్యవస్థాపకుడు

బహుశా ప్రపంచ చరిత్రలో ఏ ఇతర పరిచర్య కంటే కూడా, క్యాంపస్ క్రూసేడ్ ఎంతో మందికి సువార్తను ప్రకటించింది, గెలుచుకుంది, శిష్యులనుగా చేసింది. ఈ గొప్ప పరిచర్య వెనుక ఉన్న నినాదం చాలా సరళమైనది: కళాశాల విద్యార్థులను క్రీస్తు కొరకు 'గెలవడం', 'నిర్మించడం', 'పంపడం' (win, build, send).

ఈ గొప్ప సంస్థ కేవలం ఒక వ్యక్తి దేవుని పిలుపుకు విధేయత చూపడం ద్వారా మొదలయింది. నేడు, క్యాంపస్ క్రూసేడ్ 25,000 మందికి పైగా సిబ్బందితో మరియు 5,00,000 మందికి పైగా శిక్షణ పొందిన వాలంటీర్లతో ప్రపంచవ్యాప్తంగా నడిపించబడుతుంది.

ఈ పరిచర్య వ్యవస్థాపకుడు బిల్ బ్రైట్. అతడు 20వ శతాబ్దం చివరిలో అత్యంత ప్రభావవంతమైన ఇవాంజలికల్ నాయకులలో ఒకనిగా ఎంచబడతాడు.

### బాల్యం, విద్యాభ్యాసం

విలియం బ్రైట్ 1921 అక్టోబరు 19న ఓక్లహామాలోని కోవెటాలో జన్మించాడు. అతని తల్లి తనను గర్భంలో ఉన్నప్పుడే దేవునికి అంకితం చేసింది. తన బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తే, ప్రభువు పిలుపును బట్టి ఏ సేవకైనా అతన్ని దేవునికి అంకితం చేస్తానని ఆమె ప్రసవించే సమయంలో దేవునితో వాగ్దానం చేసింది. ఒకరకంగా చెప్పాలంటే, బ్రైట్ పుట్టక ముందే పరిచర్యకు అప్పగించబడ్డాడు.

బిల్ బ్రైట్‌కు బాల్యం నుంచే కష్టపడి పని చేయడం అలవాటు. వారి కుటుంబ పొలానికి విద్యుత్తు సౌకర్యం లేకపోవడం వల్ల అతని చిన్నతనంలోనే పొలంలో కష్టించి పనిచేసేవాడు. బ్రైట్ వినయపూర్వకమైన, కష్టతరమైన పెంపకం అతని జీవితాంతం వరకు అతనిని ప్రభావితం చేసింది.

అతడు ఒక అవిశ్రాంత కార్మికుడిగా పేరు పొందాడు. తన తోటి సువార్తికులతో పోలిస్తే

నిరాడంబరమైన జీవనశైలిని గడిపాడు. క్యాంపస్ క్రూసేడ్ సిబ్బంది అందరికీ వర్తించిన ప్రమాణాలకు లోబడి అతడు జీవించాడు. తన విస్తృతమైన రచనల నుండి ఎటువంటి రాయల్టీలను పొందలేదు. తన జీవితమంతా ఆర్థిక అవసరాల కోసం ఎవరిపైనా ఆధారపడలేదు.

బ్రైట్, కోవెట్టా అనే చిన్న పట్టణంలో పెరిగాడు. అక్కడ అతను ఒక చిన్న మెథడిస్ట్ చర్చికి వెళ్లేవాడు. కానీ, అతడు మతాన్ని తన జీవితంలో అంత ముఖ్యమైన భాగంగా పరిగణించలేదు. బ్రైట్ దృష్టిలో, చర్చికి వెళ్లడం కంటే కష్టపడి పనిచేయడం, నిజాయితీగా ఉండడమే చాలా ముఖ్యం. టీనేజర్‌గా ఉన్నప్పుడు, బ్రైట్ క్రైస్తవ మతం కేవలం మహిళలకు, పిల్లలకు మాత్రమే, పురుషుల కోసం కాదని భావించేవాడు.

బ్రైట్ తనకంటూ ఒక పేరు తెచ్చుకోవాలని ఆశపడ్డాడు. అయితే, ఆ రోజుల్లో ఓక్లహోమాలో మంచి అవకాశాలు పరిమితంగా ఉండేవి. ఉన్నత పాఠశాల పూర్తయిన తర్వాత, ఈశాన్య రాష్ట్ర కళాశాలలో చేరాలని బ్రైట్ నిర్ణయించుకున్నాడు. కానీ, అతనికి అకడమిక్స్ అంతగా ఆసక్తిని కలిగించలేదు. త్వరలోనే అతడు వీలైనన్ని ఎక్కువ అదనపు పనుల్లో నిమగ్నమయ్యాడు. బ్రైట్ పాఠశాల నాటకాల్లో ప్రధాన పాత్రలు పోషించే వాడు. డిబేట్ టీం సభ్యుడిగా తన వాక్చాతుర్యాన్ని పెంపొందించుకున్నాడు. క్లాస్ ప్రెసిడెంట్‌గా తన నాయకత్వ సామర్థ్యాన్ని కూడా పెంచుకున్నాడు.

బ్రైట్‌కు విజయం, కీర్తిని కోరుకున్నాడు. అతడు వ్యాపారానికి అనువైన లాస్ ఏంజిల్స్‌కు మారాడు. అక్కడే తన కలలను సాకారం చేసుకోవాలని నిర్ణయించు కున్నాడు.

**రక్షణానుభవం**

1944వ సంవత్సరంలో బిల్ బ్రైట్ వెస్ట్ కోస్ట్‌కు మారాడు. ఇది అతడు ఊహించిన దానికంటే ఎక్కువ ఆశీర్వాదం తెచ్చింది. బ్రైట్ యేసును వెతకడానికి వెస్ట్ కోస్ట్‌కు వెళ్ళలేదు, కానీ అప్పటికే యేసు బిల్ బ్రైట్ కోసం చూస్తున్నాడు.

అక్కడి భూస్వాములు ఆ సమయంలో అమెరికాలోని అతిపెద్ద చర్చి అయిన హాలీవుడ్ ప్రెస్బిటేరియన్ చర్చికి వెళ్లేవారు. బ్రైట్ కూడా వారితో కలిసి ఆ చర్చికి వెళ్ళడం ప్రారంభించాడు.

క్రైస్తవ్యం గురించి, చర్చి జీవితం గురించి బ్రైట్‌కు ఉన్న ఆలోచనలన్నీ ఒక్క క్షణంలో మారిపోయాయి. ఎందుకంటే, అతని స్వస్థలం కోవెట్టా, ఓక్లహోమాలో ఉన్న చర్చి సభ్యులు తన దృష్టిలో నిరాడంబరంగా, విసుగు పుట్టించేవారుగా ఉండేవారు. కానీ హాలీవుడ్ ప్రెస్బిటేరియన్ చర్చిలో ప్రసిద్ధ సినీ తారలు కూడా ఉండడం చూసి బ్రైట్ ఆశ్చర్యపోయాడు. ముఖ్యంగా, ఒక మహిళ యువకుడైన బ్రైట్ దృష్టిని ఆకర్షించింది.

ఆమె హెన్రియెట్టా మీర్స్ చర్చిలో ఒక సంపన్న మరియు ప్రభావవంతమైన నాయకురాలు. ఆమె ఒక సండే స్కూల్ క్లాసును బోధించేది. ఆమె బోధనలు బిల్ బ్రైట్‌కు వేదాంతశాస్త్రాన్ని, బోధనా పద్ధతులను నేర్చుకోవడానికి స్ఫూర్తినిచ్చాయి.

మీర్స్‌కు చాలామంది సినిమా తారలతో పరిచయం ఉండేది. ఆమె దేవుని వాక్యమైన బైబిల్‌కు శక్తి ఉందని బలంగా నమ్మేది. అందుకే బైబిలులోని లోతైన విషయాలను నేర్చుకోవడానికి జర్మన్ వేదాంతశాస్త్ర వేత్తలను తన ఇంటికి ఆహ్వానించేది.

హెన్రియెట్టా మీర్స్ ప్రజలను క్రీస్తు వైపుకు

త్రిప్పడంపై ఎక్కువ శ్రద్ధ వహించేది. ఆమె బైబిల్ బోధనలు సుదీర్ఘంగా, ఆసక్తికరంగా ఉండేవి. ప్రతి సెషన్ తర్వాత ఆమె రక్షణ సందేశాన్ని వివరించి చెప్పేది.

ఆ వాతావరణంలో బిల్ బ్రైట్ అప్పటివరకు ఊహించని క్రైస్తవ్యాన్ని చూడగలిగాడు. అక్కడ ప్రభావశీలురైన వ్యక్తులు ఉత్సాహంతో దేవుని ఆరాధించేవారు. గంటల తరబడి బైబిల్ అధ్యయ నాల్లో పాల్గొనేవారు. క్రీస్తు కోసం పూర్తిగా జీవించ డానికి ప్రయత్నం చేసేవారు. ఇవన్నీ యువకుడైన బిల్ బ్రైట్‌పై లోతైన ప్రభావం చూపాయి.

1945లో, లాస్ ఏంజెల్స్‌కి వెళ్ళిన సంవత్సరం లోపే, మీర్స్ బోధనల ద్వారా బిల్ బ్రైట్ పూర్తిగా మార్చబడ్డాడు.

### వేదాంత అధ్యయనాలు

బ్రైట్ హాలీవుడ్ ప్రెస్బిటేరియన్ చర్చిలో చాలా చురుగ్గా పాల్గొనేవాడు. ఆ సమయంలో అతనికి చాలామంది ప్రముఖులతో పరిచయం ఏర్పడింది. అతని యథార్థత, ఇతరులకు సేవ చేయాలనే అతని కోరిక, అలాగే క్రీస్తుపట్ల అతని అచంచలమైన నిబద్ధత అందరినీ ఆకర్షించాయి. ఈ లక్షణాలన్నీ అతనిని ప్రత్యేకంగా నిలబెట్టాయి.

బ్రైట్ తన జీవితాన్ని పూర్తికాల పరిచర్య కోసం అంకితం చేయాలని భావించాడు. 1945 చివరిలో, అతన్ని చర్చిలో డీకన్‌గా నియమించ బడ్డాడు. మరింత అధికారికంగా పరిచర్యలో కొనసాగడానికి, అతడు శిక్షణ పొందాలని నిర్ణయించుకున్నాడు. ఈ ఉద్దేశంతో, 1946లో ప్రిన్స్టన్ సెమినరీకి వెళ్ళాడు.

ప్రిన్స్టన్ సెమినరీలో, బ్రైట్ పాత నిబంధన, క్రొత్త నిబంధన గురించిన తరగతులను చాలా ఇష్టపడ్డాడు. కానీ బైబిల్ భాషలను నేర్చుకోవడం, లేదా క్రమబద్ధమైన వేదాంతశాస్త్రాన్ని (systematic theology) అధ్యయనం చేయడం అతనికి అంతగా నచ్చలేదు. ఈ వైఖరి అతని జీవితాంతం కొనసాగింది. అందుకే, అతను తన తర్వాతి రచనలలో కూడా వేదాంతశాస్త్రంపై తన ఆలోచనలను క్రమపద్ధతిలో వివరించలేకపోయాడు.

అతడు లేఖనాలను ఎంతగానో ప్రేమించాడు, కానీ ఆత్మలను క్రీస్తు కోసం ఎలా గెలుచుకోవాలో అనే విషయంలో, దైవశాస్త్ర తరగతులు తనకు ఎంతగా సహాయపడతాయో అతడు అర్థం చేసుకోలేకపోయాడు. అందుకే తక్కువ సమయంలోనే అతడు ప్రిన్స్టన్ సెమినరీ నుండి నిష్క్రమించి, లాస్ ఏంజిల్స్‌కు తిరిగి వచ్చాడు. అక్కడ తన చిన్న మిఠాయి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడంపై దృష్టి పెట్టాడు.

అయినా, బ్రైట్ తన చర్చిలో డీకన్‌గా సేవను కొనసాగించాడు. అంతేకాకుండా, లాస్ ఏంజిల్స్ చుట్టూ ఉన్న ప్రాంతాల్లో విస్తృతంగా సువార్తను ప్రకటించాడు.

1946వ సంవత్సరంలో, దక్షిణ కాలిఫోర్ని యాలో ఫుల్లర్ అనే ఒక కొత్త సెమినరీ ప్రారంభించ బడింది. బ్రైట్ మళ్ళీ సెమినరీకి వెళ్లాలని నిర్ణయించు కున్నాడు. అలా అతను ఫుల్లర్ సెమినరీలోని మొదటి బ్యాచ్ విద్యార్థిగా చేరాడు. అక్కడ, ఆయన సాక్ష్యం చెప్పడంలో, చర్చి సేవలో రాణించాడు. కానీ అకడమిక్స్‌లో మాత్రం చాలా తక్కువ మార్కులు తెచ్చుకునేవాడు. దాంతో మొదటి సెమిస్టర్ చివరిలో అకడమిక్ ప్రొబేషన్‌గా ఉంచ బడ్డాడు.

అప్పుడు బ్రైట్ ఒక ప్రొఫెసర్‌తో ఇలా అన్నాడు,

"క్రీస్తు వచ్చినప్పుడు నేను ఇక్కడ కూర్చుని గ్రీకు భాష అధ్యయనం చేయబోవడం లేదు". ఆ తర్వాత కొన్నాళ్లకే  అతను సెమినరీ నుంచి వైదొలిగాడు.

## చర్చి మరియు కళాశాల ప్రాంగణాలలో పరిచర్య

బ్రైట్ సెమినరీ నుండి తన వ్యాపారానికి తిరిగి వచ్చి చర్చిలో డీకన్, పెద్దగా తన సేవను కొన సాగి ంచాడు. ఈ సమయంలో అతను సువార్త ప్రచారం చేయడానికి ఫుల్లర్ నుండి తన మాజీ సహచరులతో కలిసి లాస్ ఏంజిల్స్ చుట్టుపక్కల ఉన్న కళాశాల ప్రాంగణాలను సందర్శించడం ప్రారంభించాడు.

సాక్ష్యమివ్వడంలో బ్రైట్ చూపిస్తున్న ఉత్సాహాన్ని గమనించిన ఫుల్లర్ అధ్యాపకులు, మరింత సమర్థవంతమైన పరిచర్య సేవ కోసం అతన్ని ప్రోత్సహించారు. నిజానికి, పేలవమైన అకడమిక్ పనితీరు కారణంగా ప్రొబేషన్‌లో ఉన్నప్పటికీ, డిగ్రీని పూర్తి చేయడానికి అతనికి మరొక అవకాశమివ్వాలని అధ్యాపకులు నిర్ణయించుకున్నారు. అందుకే, బ్రైట్‌ను తిరిగి ఫుల్లర్‌లో చేరమని ప్రోత్సహించారు.

దీంతో అతను 1950లో ఆ పాఠశాలకు తిరిగి వచ్చాడు. అయితే, చర్చికి అధికారికంగా సేవ చేయాలనే ఆలోచన నుండి బ్రైట్ బయటికి వచ్చాడు. దానికి బదులుగా, ప్రజలకు, ముఖ్యంగా కాలేజీ క్యాంపస్‌లో పలుకుబడి ఉన్న విద్యార్థి నాయకులకు చేరువ కావడంపై తాను గతంలో కంటే ఎక్కువగా దృష్టి పెట్టాడు.

## క్యాంపస్ క్రూసేడ్ – కళాశాల ప్రాంగణాలకు చేరు కోవడం

బ్రైట్ ఫుల్లర్ సెమినరీలో చేరాడే కానీ అతని మనస్సు మాత్రం చదువు మీద లేదు. అతడికి ఆత్మల దాహం చాలా ఎక్కువగా ఉండేది. అందుకే, సువార్త ప్రచారం చేయడానికి మరియు తన చిన్న వ్యాపారాన్ని చూసుకోవడానికి చాలా సమయం గడిపేవాడు. ఈ కారణం వల్ల, అతడు తన పాఠశాల పనికి తక్కువ సమయం ఇచ్చేవాడు. ఫలితంగా, సెమినరీలో అతడు మూడవ ప్రయత్నంలో గ్రీకు మరియు హీబ్రూ రెండింటిలోనూ విఫలమయ్యాడు. వెలుపల వేలాది మంది ప్రజలు నరకానికి వెళుతున్నప్పుడు, ఒక గదిలో కూర్చుని వేదాంత శాస్త్రాన్ని అధ్యయనం చేయడం అతనికి సరైనదిగా తోచలేదు.

ఈ సమయంలోనే బ్రైట్ కళాశాల ప్రాంగణాలను చేరుకోవడానికి పూర్తిగా అంకితమైన పరిచర్యను ప్రారంభించడానికి దేవుని నుండి ఒక స్పష్టమైన దర్శనాన్ని పొందాడు. ఇది అతని జీవితాన్ని పూర్తిగా మార్చివేసింది. బ్రైట్ ఫుల్లర్ ప్రొఫెసర్ విల్బర్ స్మిత్ కార్యాలయంలో కూర్చుని అకడమిక్ చదువు పట్ల తనకున్న అయిష్టత గురించి విలపిస్తూనే, తనకు దేవుని పిలుపునిచ్చిన కొత్త కళాశాల పరిచర్య గురించి ఉత్సాహంగా మాట్లాడాడు. ప్రొఫెసర్ విల్బర్ స్మిత్, బ్రైట్ తన కలను సాకారం చేసుకోవ డానికి ప్రోత్సాహం ఇచ్చాడు. ప్రొఫెసర్ విల్బర్ స్మిత్ ఇచ్చిన ప్రోత్సాహంతో, బ్రైట్ దేవుని పిలుపును అనుసరించాడు. ఆవిధంగా, 1951వ సంవత్సరంలో క్యాంపస్ క్రూసేడ్ ఫర్ క్రైస్ట్ అనే సంస్థ జన్మించింది.

## బ్రైట్ దంపతుల పరిచర్య ప్రారంభ దినాలు

బ్రైట్ తన భార్య వోనెట్‌తో కలిసి కొంతమంది స్నేహితుల సమూహాన్ని తన వంటగదిలో సమావేశ పరిచాడు. అక్కడ, కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం – లాస్ ఏంజిల్స్ క్యాంపస్‌లో ప్రారంభం కానున్న పరిచర్య కోసం తన ప్రణాళికను రూపొందించాడు. దేవుడు తన తరం ద్వారా గొప్ప ఆజ్ఞ నెరవేరాలని

కోరుకుంటున్నాడని బ్రైట్ పరిశుద్ధాత్మ నుండి లోతైన ఆదేశాన్ని పొందాడు. దానిలో ఏమి ఇమిడి ఉందో అతనికి స్పష్టంగా తెలుసు. దానిని సాధించడానికి సాంకేతిక పరిజ్ఞానం యొక్క అన్ని సాధనాలను ఉపయోగించాలని అనుకున్నాడు.

ఈ రోజు కాలేజీ క్యాంపస్‌ను చేరుకోగలిగితే రేపు ప్రపంచాన్ని చేరుకోవచ్చని బ్రైట్ బలంగా విశ్వసించాడు. విద్యార్థుల నాయకత్వ సామర్థ్యం కారణంగా, క్యాంపస్ క్రూసేడ్‌లో పాల్గొన్న కళాశాల విద్యార్థులను తరువాత 'శక్తివంతమైన శాతం' అని పిలిచేవారు. భావి నాయకులను పెంచడం, వారికి శిక్షణ ఇవ్వడం, వారిని పంపించడం, ఆ తర్వాత వారు ఎక్కడికి వెళ్లినా అదే పనిని కొనసాగించేలా చేయడం అనే ఆలోచనతో బ్రైట్ తన పరిచర్యను కొనసాగించాడు.

బ్రైట్ తన జీవితాశయాన్ని ఎప్పటికీ విడిచి పెట్టలేదు. "మీరు మీ జీవితాన్ని తిరిగి జీవించడానికి అవకాశం వస్తే ప్రస్తుతానికి భిన్నంగా ఏమి చేస్తారు?" అని ప్రశ్నించినప్పుడు, బ్రైట్ ఇలా జవాబిచ్చాడు: "దేవుడు ఇప్పటికే ఎన్నుకున్న మరియు ప్రపంచానికి తన ప్రతినిధులుగా నియమించిన దేవుని పురుషులు మరియు స్త్రీలను గెలుచుకోవడం మరియు శిక్షణ ఇవ్వడంపై నేను ఎక్కువ దృష్టి పెడతాను. ప్రపంచాన్ని మార్చడానికి కీలకమైనది ఆధ్యాత్మిక గుణకారం."

దీని అర్థం, దేవుని పని చేయడానికి దేవుడు ఎన్నుకున్న వారిని గుర్తించి, వారికి శిక్షణ ఇవ్వడం ద్వారా మాత్రమే దేవుని రాజ్యాన్ని వేగంగా విస్తరించవచ్చని బ్రైట్ లోతైన అవగాహన కలిగి ఉన్నాడు. ఇది కేవలం ఒకే ఒక్కరి ప్రయత్నం కాకుండా, అందరూ కలిసి దేవుని పనిని విస్తరించాలనే గొప్ప ఆలోచనను సూచిస్తుంది. ఈ ఆత్మీయ గుణకారం అనే సూత్రం ద్వారానే సువార్త ప్రపంచమంతటా విస్తరిస్తుందని బ్రైట్ నమ్మకం.

## ముగింపు

బిల్ బ్రైట్ తన జీవితాన్ని ప్రభువు కొరకు సంపూర్ణంగా గడిపిన వ్యక్తి. పల్మనరీ ఫైబ్రోసిస్ అనే ఊపిరితిత్తుల వ్యాధితో చాలా సంవత్సరాలు పోరాడిన తరువాత, అతను జూలై 19, 2003న మరణించాడు. చివరి శ్వాస వరకు బ్రైట్ రచనలను, బోధనలను కొనసాగించాడు. అతని ఊపిరితిత్తులు విఫలమైనప్పుడు, కృత్రిమ ఊపిరితిత్తుల సహాయంతో శ్వాస తీసుకుంటూనే, ఒక అద్భుతమైన రక్షకుడి గురించి ట్యూబులా ద్వారా బోధనా సందేశాలను రికార్డ్ చేశాడు. అతను శ్వాసలో గురక పెట్టడమే కాకుండా, శ్వాస తీసుకోవడం కష్టంగా, నెమ్మదిగా ఉన్నప్పటికీ, పరిశుద్ధాత్మ అతనిలో శక్తివంతంగా పనిచేసింది. ఈ విధంగా బిల్ బ్రైట్ తన జీవిత చివరి క్షణం వరకు దేవుని సేవలో నిమగ్నమై ఉన్నాడు.

బిల్ బ్రైట్ జీవితం మనకు ఒక గొప్ప ఉదాహరణ. అతనిలాగే, క్యాంపస్ క్రూసేడ్ విధానాలకు సమాంతరంగా మనం కూడా కళాశాల విద్యార్థుల మధ్య పరిచర్యలో కొనసాగుదాం. నశించిపోతున్న విద్యార్థులకు సువార్తతో సంధించడానికి ఇదే సరైన సమయం. బిల్ బ్రైట్‌కు ఉన్న సమర్పణ, పరిచర్య పట్ల ఉన్న నిబద్ధత మనలో ఎంతమందికి ఉంది? క్యాంపస్ విడిచి వెళ్ళేలోగా విద్యార్థులు ఒక్కసారైనా సువార్తను వినగలిగేలా మన వంతు కృషిచేద్దాం.

(పై వ్యాసం ఇంటర్నెట్ వనురుల నుండి సేకరించబడినది)

– రూత్ వినయ్,
ప్రగతినగర్, సైబరాబాద్



కథానిక

# ఇదో విద్యార్థి ఉద్యమం

**బు**ధవారం సాయంత్రం. విజయ్ మనసులో ఒకటే ఆలోచన. ఎలాగైనా తప్పించుకోవాలి. అన్న వాళ్ళ కంట పడకూడదు. ఎందుకంటే, వాళ్ళు బైబిల్ స్టడీకి రమ్మని పిలుస్తారు. నిజానికి, నాకేమో చర్చి మీటింగ్‌లు తప్ప, నాకు వేరే మీటింగ్‌లకు వెళ్లడం అస్సలు ఇష్టం ఉండదు.

"ప్చ్! అన్న వాళ్ళు ఎంత బాధ్యతగా పిలుస్తు న్నారు. 'నో' చెప్పలేను, అలాగని 'యస్' అని కూడా చెప్పలేను" అని మనసులో అనుకున్నాడు విజయ్.

ఇలా ఆలోచిస్తూ తన హాస్టల్ రూం దాటి నాలుగడుగులు వేశాడో లేదో, "తమ్ముడూ, గుడ్ ఈవెనింగ్!" అనే మాట వినబడింది. పక్కకి తిరిగి చూశాడు. ఎవరి కంట పడకూడదని అను కున్నాడో, సరిగ్గా వాళ్ళకే ఎదురుపడ్డాడు. తనను తాను తిట్టుకుంటూ, "హలో, గుడ్ ఈవెనింగ్ అన్నా" అని అంటూ చేయి అందించాడు.

ప్రతీసారి బైబిల్ స్టడీకి పిలిచే ప్రసాద్ అన్నతో పాటు మరో అన్న కూడా ఉండటంతో, ఆ కొత్త అన్న వైపు ప్రశ్నార్థకంగా చూశాడు. అప్పుడు ప్రసాద్ అన్న, "ఈ అన్న పేరు రాజు. ఈ మధ్యనే స్టడీస్ అయిపోయాయి, ఇప్పుడు ఉద్యోగం చేస్తున్నాడు. ఈ కాలేజీలోనే చదివాడు, ఇక్కడే ఈ హాస్టల్‌లో ఉండేవాడు" అని పరిచయం చేశాడు.

"ఇక్కడే చదివి ఇప్పుడు ఉద్యోగం చేస్తున్నాడంటే, నాకేదైనా ప్లేస్‌మెంట్ గురించి సమాచారం ఇస్తాడేమో!" అని మనసులో అనుకొని, "హాయ్ అన్నా, ఐయామ్ విజయ్. బీఎస్సీ సెకండియర్" అంటూ తనను తాను పరిచయం చేసుకున్నాడు.

రాజు అన్నతో ఏర్పడిన ఆ పరిచయం మొదట్లో ప్లేస్‌మెంట్ కోసమే అయినా, అది కాస్త మంచి స్నేహంగా మారింది. రాజు అన్న బైబిల్ స్టడీస్ కోసమే కాకుండా, మామూలుగా కూడా విజయ్‌ని కలవడానికి వచ్చేవాడు. క్యాంటీన్‌లో టీ తాగుతూ చాలా విషయాలు మాట్లాడుకునేవారు.

తాను ఎలా రక్షింపబడ్డాడో, ఎలా ఇయు బైబిల్ స్టడీస్‌కి వెళ్లేవాడో, ఎన్ని క్యాంపులకు అటెండయ్యాడో, అన్నలు, అక్కలతో క్రీస్తులో

ఉన్న సహవాసం ఎలా ఉంటుందో, కెరీర్ కోసం వాళ్ళు ఇచ్చే సలహాలు... ఇవన్నీ రాజు అన్న వివరించాడు. అంతేకాకుండా, రోజు విజయ్‌తో ఉండటం వల్ల, విజయ్‌కి కూడా యుఇయస్ఐ అంటే ఏంటో తెలుసుకోవాలని ఆసక్తి కలిగింది.

ఒకరోజు, "యుఇయస్ఐ ఫార్మేషన్ డే" కంబైన్డ్ గ్యాదరింగ్‌కు ఆహ్వానించడానికి ప్రసాద్ అన్న, రాజు అన్న ఇద్దరూ కలిసి వచ్చారు. యుఇయస్ఐ గురించి తెలుసుకోవాలనే ఆశ మనసులో ఉండటంతో, విజయ్ ఏమాత్రం సాకులు చెప్పకుండా వెంటనే ఒప్పుకున్నాడు.

గ్యాదరింగ్‌కు వెళ్లాల్సిన సమయం రానే వచ్చింది. మిగతా ఇయు స్టూడెంట్స్‌తో కలిసి వెన్యూకి వెళ్లాడు. అప్పటికే అక్కడ గ్రాడ్యుయేట్స్, స్టూడెంట్స్, ఫ్యామిలీస్ అందరూ ఉన్నారు. తనెవరో తెలియక పోయినా, వాళ్ళు తనను ఆప్యాయంగా నవ్వుతూ ఆహ్వానించడం విజయ్‌కి చాలా నచ్చింది. అక్కడి వాతావరణం కూడా చాలా ఆహ్లాదంగా అనిపించింది.

స్టూడెంట్స్ పాడిన పాటలు చాలా మీనింగ్‌ఫుల్‌గా ఉన్నాయి. తర్వాత ఇద్దరు గ్రాడ్యుయేట్ అన్నలు, ఇద్దరు స్టూడెంట్స్... వాళ్ళకి యుఇయస్ఐ ఎలా పరిచయమైందో, దాని ద్వారా ఆత్మీయంగా ఎలా ఎదిగారో పంచుకున్నారు.

ఆ తర్వాత, రాజు అన్న లేచి యుఇయస్ఐ ఎప్పుడు ఏర్పడింది, ఎలా ఏర్పడింది, ఈ పరిచర్య ఉద్దేశ్యం ఏమిటి, ఇందులో ఎవరు ఉంటారు, దాని విజన్, మిషన్, సిద్ధాంతాలు... ఇవన్నీ వివరంగా చెప్పాడు. దాంతో విజయ్‌కి యుఇయస్ఐ పరిచర్య పట్ల ఇష్టం, గౌరవం, ఇంకా తెలుసు కోవాలనే ఆసక్తి పెరిగాయి.

అంతకు ముందు స్టూడెంట్స్ పంచుకున్న విషయాలు కూడా చాలా మంచిగా అనిపించాయి. ఈ పరిచర్య ఏ విధంగానూ చర్చి కార్యక్రమాలకు అడ్డుకాదని, చర్చిలను ప్రోత్సహించేదని విజయ్ అర్థం చేసుకున్నాడు. ఈ గొప్ప సువార్త పరిచర్యలో తాను ఎదుగుతూ, తన వంతు బాధ్యతను కూడా నెరవేర్చాలని తీర్మానం చేసుకున్నాడు.

విద్యార్థులే విద్యార్థులను చేరుకొనే ఈ విద్యార్థి ఉద్యమం ఒక మంచి ఉద్దేశ్యంతో నడిచే పరిచర్య అని విజయ్ స్పష్టంగా గ్రహించాడు.

– చేగూడి శ్యామలా కృపారావ్,
టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్


* * * * * *

# ధ్యేయం

స్క్రాబుల్ గేమ్
అక్షరాలను జోడిస్తూ పదాలను కూర్చే ఆట
ఇది సవాలుతో కూడింది
మొదట్లో సులభంగానే అనిపించొచ్చు
ఇంగ్లీష్‌లో ఉన్నవి 26 అక్షరాలే అని
కానీ, అవే అక్షరాలు
ప్రపంచ గ్రంథాలయాలకు సరిపడా పదాలను సృష్టిస్తాయి
నిత్యం వాడే అనేక పదాలను అందిస్తాయి
ఈ ఆట ధ్యేయం
క్రమంలో లేని అక్షరాలను సక్రమంగా అమర్చడమే
పదాలన్నీ ఇప్పటికే ఉనికిలో ఉన్నాయి
అక్షరాలనే అర్థవంతంగా అమర్చాలి
అలాగే
దేవుని అనంత ప్రణాళిక
సృష్టికి ముందు నుండే ఉంది
మన హృదయాలనే యుక్తముగా అమర్చుకోవాలి
దేవుని రాజ్యం మన మధ్యనే ఉంది
మన మనస్సులనే అర్థవంతంగా మార్చుకోవాలి.

– ఎస్. ఈశ్వర్ (ఆర్కిటెక్ట్)
మెహదీపట్నం జోన్

# అక్టోబర్ '25 యెహెజ్కేలు గ్రంథము (15 - 16 అధ్యాయాలు)




**అడ్డం**

3. నీకు ఏ బట్ట ధరింపజేసితిని?
4. ఏమి చాలకపోయెననియు, నా పిల్లలను వధించి వాటికి ప్రతిష్ఠించి యప్పగించితివి?
6. ఎటువంటి చర్మముతో చేయబడిన పాద రక్షలు నీకు తొడిగించితిని?
8. నీవు పుట్టిననాడు నీకు ఏమి కోయబడలేదు?
9. నేను వారిమీద ఎటువంటి దృష్టి నిలుపుదును?
10. నీ ఉత్పత్తియు నీ జననమును ఏ దేశ సంబంధమైనవి?
12. నేను నీకు విరోధినై నీకు ఏమి తక్కువ చేసేదను?
14. నీ చెవులకును ముక్కునకును పోగులను, నీ తలకు ఏమి పెట్టించితిని?

**నిలువు**

1. నీ జారత్వక్రియలను పెంపుచేసి నాకు ఏమి పుట్టించితివి?
2. నీవు ఏ దినములను తలంచుకొనక వీటన్నిటి చేత నన్ను విసికించితివి?
5. నీవు ఎక్కడ పొర్లియున్నను బ్రదుకుమని నీతో చెప్పితిని?
7. నేను యెహోవానని నీవు తెలిసికొనునట్లు నేను నీతో ఏమి స్థిరపరచెదను?
8. నిన్ను పెండ్లిచేసికొని నీతో నిబంధన చేసికొనగా నీవు ఏమి అయితివి?
11. నీవు వారిని చేర్చుకొనునప్పుడు ఏమి మనస్సునకు తెచ్చుకొని సిగ్గుపడుదువు?
13. నేను దేశమును ఏమి చేసెదను?

– కె.కిరణ్ కుమార్,
స్టాఫ్, మహబూబ్‌నగర్

## సెప్టెంబర్ '25 యెహెజ్కేలు గ్రంథము (13 - 14 అధ్యాయాలు)

**అడ్డం:** 1. విడిపించి, 3. ప్రవాహముగా, 4. అబద్ధముల, 5. నేలతో, 7. గచ్చుపూత, 8. కఠినదృష్టి, 10. గోడలలోనున్నబీటల

**నిలువు:** 1. విగ్రహములనే, 2. తమనీతిచేత, 4. అవివేక, 6. పగవాడను, 9. నక్కలతో

**విజేతలు:**

1. జ్యోతి గంగారాం, కొంపల్లి, 2. మేసు స్వప్న తుకారం, రాజన్న సిరిసిల్ల, 3.మహేశ్వరి, స్టడీ సెంటర్

# మళ్ళీ నీతోనే

ఒకప్పుడు వెలిగిన వాళ్లమని
జ్ఞాపకాల నిధిలో మునిగిపోతాం
నాడు మండావేమో గాని
నేడు ఆరిపోయిన నీ బొగ్గులు
ఎవరికి అవసరం?

గత జ్ఞాపకాల మత్తులో
ప్రస్తుతం చిత్తు చేస్తున్నావు
నేడు నిన్ను వెలిగించడానికే
మరో నిప్పు కొరకాసు
అవసరమైందేమిటి?

నీ కాగడలో బొగ్గులే తప్ప
నిప్పులు లేవేంటి?
పితరుల దర్శనం నీ కాగడతోనే
ముగుస్తుందేమో!
ఇప్పుడు మళ్ళీ నీ జ్వాల చూడాలని ఉంది



పదా! ఒక ఇబియస్ ఆరంభిద్దాం!
లే! ఆ విద్యార్థి భుజాన్ని తడదాం!
ఆ తాళం అందుకో
మన గృహాన్ని విద్యార్థుల కోసం
మళ్ళీ తెరుద్దాం!

మళ్ళీ బొగ్గులన్నవి లేకుండా
నీ కాగడా ఆరిపోకుండా
కొన్ని వేల కాగడాలను
నిర్మించేందుకు బయల్దేరు!

ఈ దర్శనం
విద్యార్థి దర్శనం
అదిగో! మళ్ళీ నీతోనే మొదలవుతుంది చూడు
మరింత ప్రకాశంగా
కళ్లు చూడలేనంత కాంతితో
వెళ్దాం పదా!

– జాన్ పాల్, కోఠి జోన్

UESI PUBLICATIONS Since 1988

UESI PUBLICATION TRUST - TELANGANA BRANCH

Edited, Printed and Published by Mr. Dasari Rajesh for UESI Publication Trust, Telangana Branch
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at SRI RR Offset printers, Azamabad, Hyderabad.
(For Private Circulation Only)